## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:154 | ఆదివారం డిసెంబర్ 28 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## అది ఒక పథకం మాత్రమే కాదు..

### పేదల పని హక్కు



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి దాని స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకురావడంపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. దీనిని పేద ప్రజలపై జరిగిన దాడిగా పేర్కొన్నారు. ఎంజీ నరేగా కేవలం ఒక పథకం మాత్రమే కాదని..పేదల పని హక్కు అని పేర్కొన్నారు. సంబంధిత మంత్రులను సంప్రదించకుండా, ప్రధాని నరేంద్ర మోదీ సొంతంగా ఈ నిర్ణయం తీసుకున్నారని..

## వాళ్లు కలుస్తారని 'సిక్స్త్ సెన్స్' చెప్పింది:

### అత్యాచార కేసులో సుప్రీం వ్యాఖ్యలు



ఓ అత్యాచార కేసులో దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. అత్యాచార కేసులో దోషిగా తేలిన వ్యక్తి, బాధితురాలు ముందు ఏకాభిప్రాయంతోనే ఉన్నారని.. ఆ తర్వాత వారి మధ్య వచ్చిన విభేదాల వల్ల అతడిపై కేసు నమోదు చేసినట్లు గమనించామని న్యాయమూర్తులు జస్టిస్ నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్రశర్మలతో కూడిన ధర్మాసనం తెలిపింది.

# జిల్లాల పునర్విభజనపై ప్రజాభిప్రాయానికి పెద్దపీట

- నెల్లూరు జిల్లాకే గూడూరును కేటాయించాలని నిర్ణయం
- నక్కపల్లి డివిజన్ బదులుగా అడ్డరోడ్డు జంక్షన్
- మార్కాపురం జిల్లాకు దొనకొండ, కురిచేడు మండలాలు
- సీఎం చంద్రబాబు కీలక సూచనలు



:జిల్లాల పునర్విభజనపై సీఎం చంద్రబాబు కీలక సూచనలు చేశారు. ఈ సమావేశంలో ప్రజాభిప్రాయానికే పెద్దపీట వేశారు. జిల్లాల పునర్విభజనలో కొద్దిపాటి మార్పు చేర్పులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజనపై మంత్రులు, అధికారులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఈరోజు సమావేశంలో 927 అభ్యంతరాలు, సూచనలపై సీఎం సుదీర్ఘంగా చర్చించారు. ఈ నేపథ్యంలో నెల్లూరు జిల్లాకే గూడూరును కేటాయించాలని నిర్ణయం తీసుకున్నారు. నక్కపల్లి డివిజన్ బదులుగా అడ్డరోడ్డు జంక్షన్, మార్కాపురం జిల్లాకు దొనకొండ, కురిచేడు మండలాలు ఇవ్వాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ఈ నెల 31న తుది నోటిఫికేషన్‌ను ఏపీ సర్కార్ జారీ చేయనుంది. అయితే, జిల్లాల పునర్విభజనపై ప్రాథమిక నోటిఫికేషన్‌ను నవంబరు 27వ తేదీన ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందే.

పేజి 2లో ▶

# రాష్ట్రాభివృద్ధికి వైకాపా ఆటంకం

- జంతుబలులతో ఉన్మాదం
- బర్త్‌డే రోజు ఇదేనా చేసేది
- ఏ ఒక్కరినీ జగన్ ఎందుకు మందలించలేదు
- రాజకీయం ముసుగులో ఉన్మాదం సహించేది లేదు
- హోంమంత్రి అనిత ఘాటు హెచ్చరిక



2లో

## డ్రగ్స్ కేసులో నిర్లక్ష్యం ఎందుకు?

- అకున్ సబర్వాల్‌ను తిరిగి నియమించండి
- మాజీ సిఎస్ సోమేశ్ కుమార్‌ను విచారించండి
- రాష్ట్రం తీరుపై కేంద్రమంత్రి బండి సంజయ్ ఆగ్రహం



2లో

## జిల్లాలో 40కి టమాటా కిలో



జిల్లాలో టమోటా ధరలు ఆశాజనకంగా పలుకుతున్నాయి. వారం రోజులుగా కక్కలపల్లి టమోటా మార్కెట్లో కిలో గరిష్ఠ ధర రూ.40కిపైగానే పలుకుతున్నాయి.

2లో

## వైకుంఠద్వార దర్శనాలకు విస్తృత ఏర్పాట్లు:

# తితిదే అదనపు ఈవో



తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయంలో డిసెంబర్ 30 నుంచి జనవరి 8వ తేదీ వరకు నిర్వహించనున్న వైకుంఠద్వార దర్శనాలకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని విస్తృత ఏర్పాట్లు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి తెలిపారు. శనివారం ఆయన తిరుమలలోని శిలాతోరణం వద్ద నుంచి దర్శన క్యూలైన్లను అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. క్యూలైన్లలో తాగునీరు, అన్న ప్రసాదం పంపిణీ ఏర్పాట్లను పరిశీలించారు. వైకుంఠద్వార దర్శనాల నేపథ్యంలో భక్తుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని క్యూలైన్లలో పలు మార్పులు చేపట్టినట్లు చెప్పారు.

పేజి 2లో

## సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన

ఏడాది తరవాత పోలీసుల ఛార్జ్‌షీటు



23మందిపై అభియోగాలు..ఎ11గా నటుడు అల్లు అర్జున్

2లో

## కార్మికులపై కక్ష కట్టినట్లుగా సీఎం వ్యవహారం: హరీశ్‌రావు



- డిపెండెంట్ ఉద్యోగాలపై విమర్శ: సింగరేణి కార్మికుల డిపెండెంట్ ఉద్యోగాల విషయంలో ప్రభుత్వం కాలయాపన చేస్తోందని, మెడికల్ బోర్డును వెంటనే ఏర్పాటు చేసి కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

2లో

## ఈ ఏడాది హైదరాబాద్ నగరంలో నేరాలు 15 శాతం తగ్గాయి:



హైదరాబాద్: నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధించామని హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్ అన్నారు. ఆపరేషన్ కవచ్, డ్రోన్ల వినియోగంలో ముందున్నట్లు తెలిపారు. తెలంగాణలో అడుగుపెట్టేందుకు ఇతర రాష్ట్రాల నేరగాళ్లు భయపడుతున్నారని చెప్పారు. 2025 వార్షిక నేర నివేదికను విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు."సైబర్ నేరాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తున్నాం. ఈ ఏడాది హైదరాబాద్ నగరంలో నేరాలు 15 శాతం తగ్గాయి.

పేజి 2లో

## రాయచోటి మార్పుపై ఎవరూ ఆందోళన చెందవద్దు

### : మంత్రి మండిపల్లి



రాయచోటి: రాయచోటి మార్పుపై ఎవరూ ఆందోళన చెందవద్దని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. " సీఎం చంద్రబాబు ఇంకా నిర్ణయం తీసుకోలేదు. విజయవాడ వెళ్లి సీఎంను ఒప్పించేందుకు ప్రయత్నిస్తా. అన్నమయ్య జిల్లా కేంద్రంగానే రాయచోటి ఉండేలా కృషి చేస్తా. ప్రజల కోసమే పనిచేసే ప్రభుత్వం ఇది" అని మండిపల్లి అన్నారు.

పేజి 2లో

## ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచా.. ఉప ఎన్నిక వస్తే మళ్లీ విజయమే: దానం నాగేందర్



హైదరాబాద్: రాజీనామా అంశం, ఉపఎన్నికల్లో పోటీ చేయడంపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హిమాయత్‌నగర్ డివిజన్ కార్యకర్తలతో ఆయన సమావేశమై మాట్లాడారు. రాజీనామా చేసి ఉపఎన్నికలకు వెళ్లేందుకు తనకు ధైర్యం ఉందని.. అది కార్యకర్తల ద్వారా వచ్చిందని చెప్పారు.
కార్యకర్తల అండతోనే ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినట్లు చెప్పారు. ఉపఎన్నిక వస్తే మళ్లీ గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. సీఎం పదవికి గౌరవం ఇవ్వడం మరిచింది బీఆర్ఎస్ నేతలే అని విమర్శించారు. ముఖ్యమంత్రిని ఏకవచనంతో అగౌరవంగా మాట్లాడింది ఆ పార్టీ వాళ్లేనని మండిపడ్డారు. విమర్శలు చేస్తే.. ప్రతివిమర్శలూ ఎదుర్కోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

## కాంగ్రెస్‌కు కొత్త తలనొప్పి.. ఆర్ఎస్ఎస్‌పై మరో నేత ప్రశంసలు



కాంగ్రెస్‌కు మరో తలనొప్పి వచ్చి పడింది. మొన్నటివరకు ఆ పార్టీ సీనియర్ నేత శశిథరూర్ కేంద్రంపై, ప్రధాని మోదీపై ప్రశంసలు కురిపిస్తూ.. సొంత పార్టీ నుంచి విమర్శలు ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. తాజాగా మరో సీనియర్ నేత మోదీకి చెందిన పాత ఫొటోను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. భాజపా- సంఘ్ సిద్ధాంతాలపై ప్రశంసలు కురిపించారు గుజరాత్‌లో జరిగిన ఓ కార్యక్రమానికి సంబంధించిన పాత ఫొటోను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దిగ్విజయ్ సింగ్ పంచుకున్నారు. ఇందులో భాజపా అగ్రనేత ఎల్‌కే అద్వాణీ కుర్చీలో కూర్చొని ఉండగా.. ఆయన ముందు నేలపై ప్రధాని మోదీ కూర్చొన్నట్లు ఉంది. నేలపై కూర్చొన్న వ్యక్తి దేశానికి ప్రధానిగా అయ్యారంటూ మోదీ ని ఉద్దేశిస్తూ దిగ్విజయ్ కొనియాడారు. 'నేను ఓ ఫొటో చూశాను. ఇది చాలా ఆసక్తికరంగా ఉంది. ఆర్ఎస్ఎస్‌లో సామాన్య కార్యకర్తలా.. నాయకుల పాదాల వద్ద నేలపై కూర్చొన్న వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానిగా ఎలా ఎదిగారో చూడండి. ఇది ఆ సంస్థ శక్తి' అని రాసుకొచ్చారు. ఈ పోస్టుకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాటు రాహుల్, ప్రియాంక గాంధీలను ట్యాగ్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్టు చర్చనీయాంశంగా మారింది.
దిల్లీలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం ప్రారంభం
కాగా.. గత కొంతకాలంగా శశిథరూర్ మోదీ ప్రభుత్వంపై ప్రశంసలు కురిపిస్తోన్న సంగతి తెలిసిందే. ఇటీవల మోదీకి కితాబిస్తూ థరూర్ చేసిన పోస్ట్ వైరల్ అయ్యింది. "ఎప్పుడూ ఎలక్షన్ మోడ్‌లో ఉంటానని తనను అందరూ ఆరోపిస్తుంటారని మోదీ చెప్పారు. కానీ ఆయన ప్రజల సమస్యల విషయంలో ఎప్పుడూ ఎమోషనల్ మోడ్‌లో ఉంటారు" అని థరూర్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.

## జిల్లాల పునర్విభజనపై ప్రజాభిప్రాయానికి పెద్దపీట

మొదటి పేజీ తరువాయి

ఈ విషయంపై నెల రోజుల పాటు అభ్యంతారాలను స్వీకరించింది. అయితే శనివారంతో గడువు ముగుస్తోంది. ప్రాథమిక నోటిఫికేషన్
అనంతరం వ్యక్తమైన అభ్యంతరాలపై మంత్రులు, అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. జిల్లాల పునర్విభజనలో భాగంగా రాజంపేటను కడపలో కలిపి, రాయచోటిని మదనపల్లిలో కలిపే ప్రతిపాదనలపై ప్రభుత్వం కీలక సమాలోచనలు చేసింది. ఇప్పటికే ప్రకటించిన మూడు జిల్లాలతో 29 వరకు జిల్లాల సంఖ్య పెరగాల్సి ఉంది. తాజా ప్రతిపాదనలతో 28 జిల్లాలకే పరిమితం చేసే దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.
ఇప్పటికే ప్రత్యేక జిల్లాగా ప్రకటించిన రాయచోటిని మదనపల్లిలో కలిపే దిశగా సమావేశంలో చర్చ జరిగింది. ఇప్పటికే ప్రకటించిన 3జిల్లాలపై అభ్యంతరాలు, ప్రతిపాదనలపై సమీక్షించారు సీఎం. దొనకొండ, కురిచేడును మార్కాపురం జిల్లాలో.. పొదిలిని ఒంగోలు జిల్లాలో కలిపితే ఎలా ఉంటుందని చర్చించారు. స్థానిక ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు రైల్వే కోడూరును తిరుపతిలో కలిపే అంశంపై కసరత్తు చేశారు. రేపు(ఆదివారం) మరోసారి సమావేశమై ఎల్లుండి మంత్రివర్గం ముందుకు ప్రతిపాదనలు తీసుకురానుంది మంత్రివర్గ ఉపసంఘం. కేబినెట్ ఆమోదం తర్వాత ఈనెల 31వ తేదీన తుది నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. ఈ సమీక్షకు మంత్రులు అనగాని సత్యప్రసాద్, హోంమంత్రి వంగలపూడి అనిత, నారాయణ హాజరయ్యారు.

## డ్రగ్స్ కేసులో నిర్లక్ష్యం ఎందుకు?

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్,డిసెంబరు27: రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ కేసులను తీవ్రంగా పరిగణించడంలేదని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం పండుగలు, నూతన సంవత్సర వేడుకల సమయంలోనే డ్రగ్స్ కేసుల నమోదుకు పరిమితమవుతున్నారని ఆక్షేపించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అకున్ సబర్వాల్ ఆధ్వర్యంలో జరిపిన 'డ్రగ్స్ కేసు' విచారణ నివేదికపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బండి సంజయ్ ప్రశ్నించారు. ఈమేరకు డ్రగ్స్ కేసులపై బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పండుగల అప్పుడే డ్రగ్స్ కేసులు నమోదు చేస్తారా? అని రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అకున్ సబర్వాల్ ఆధ్వర్యంలో నాటి డ్రగ్స్ కేసు విచారణ ఏమైంది..? అని నిలదీశారు. అనేకమంది సెలబ్రిటీల పేర్లు బయటకు వచ్చాయి కదా..? ఏం చేశారని ప్రశ్నించారు. తమతోపాటు కేసీఆర్ కుటుంబ సభ్యులు కూడా డ్రగ్స్ తీసుకున్నారని.. గతంలో నిందితులు వాంగ్మూలం ఇచ్చారు కదా అని గుర్తుచేశారు. శనివారం హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడారు బండి సంజయ్. నిందితుల వాంగ్మూలం ఆడియో, వీడియో రికార్డు చేశారని తెలిపారు. తమ కుటుంబ సభ్యుల భవిష్యత్ నాశనమవుతుందనే భయంతోనే.. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఈ కేసు నీరుగార్చారని ఆరోపించారు. అకున్ సబర్వాల్‌ను డ్రగ్స్ కేసు నుంచి ఎందుకు తప్పించారని ప్రశ్నించారు. అకున్ సబర్వాల్ సేకరించిన ఆధారాలు, వీడియో స్టేట్‌మెంట్స్‌ను నాటి సీఎస్ సోమేశ్‌కుమార్ స్వాధీనం చేసుకున్నారని ప్రస్తావించారు. గతంలో సేకరించిన ఆధారాలు ఏమయ్యాయని నిలదీశారు. ఈ విషయంలో సోమేశ్‌కుమార్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించాలని అన్నారు. డ్రగ్స్ కేసులో ఈగల్ టీమ్ లీగల్‌గా విధులు నిర్వహిస్తోందా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈగల్ టీమ్‌లో కొంతమంది డ్రగ్ పెడ్లర్లతో రాజీపడుతున్నారని ఆరోపణలు చేశారు. అకున్ సబర్వాల్‌కి తిరిగి డ్రగ్స్ కేసు బాధ్యతలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. నాటి డ్రగ్స్ కేసులో అనేక మంది బడా వ్యక్తులు, సినీ ప్రముఖులు ఉన్నారు. పట్టుబడిన వాళ్లను అకున్ సబర్వాల్ టీం నాడు విచారణ చేస్తే.. ఆ వాంగ్మూలంతో కూడిన ఆడియో, వీడియో రికార్డులు బయటకు రాకుండా అడ్డుకున్నారు. అదే సమయంలో ఆ కేసుపై అకున్ సబర్వాల్ టీం రూపొందించిన నివేదిక, రికార్డు చేసిన ఆడియో, వీడియో, స్టేట్ మెంట్లన్నింటినీ నాటి సీఎస్ సోమేశ్ కుమార్ స్వాధీనం చేసుకున్నారు. ఆ తరువాత డ్రగ్స్ కేసును పూర్తిగా నీరుగార్చారు. అకున్ సబర్వాల్ సేకరించిన ఆధారాలు, ఆడియో, వీడియో రికార్డులు, స్టేట్ మెంట్లను సోమేశ్ కుమార్ తదుపరి విచారణ టీమ్‌కు అప్పగించలేదు.. వాటిని కోర్టుకు స్వాధీనం చేయలేదు.
కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజంగా డ్రగ్స్ నిర్మూలనపై చిత్తశుద్ధి ఉంటే సీఎం ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఈగల్ టీమ్ వెంటనే రంగంలోకి దిగి సోమేశ్ కుమార్‌ను విచారించాలని అన్నారు. ఈగల్ టీమ్‌లో సమర్థులైన అధికారులు ఉన్నప్పటికీ, ఒకరిద్దరు మాత్రం డ్రగ్స్ పెడ్లర్లతో రాజీపడుతున్నారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా పెరుగుతున్న డ్రగ్స్ విక్రయాలపై ఉక్కుపాదం మోపాలంటే.. అకున్ సబర్వాల్ వంటి సమర్థులైన అధికారులకు తిరిగి 'డ్రగ్స్ కేసు' విచారణ బాధ్యతలను అప్పగించాలని డిమాండ్ చేశారు.

## జిల్లాలో 40కి కిలో టమాటా

మొదటి పేజీ తరువాయి

శుక్రవారం గరిష్ఠ ధర రూ.46 పలికింది. దిగుబడులు తగ్గిపోవడమే ధరల పెరుగుదలకు కారణమన్న అభిప్రాయాలు మార్కెట్ వర్గాల నుంచి వినిపిస్తున్నాయి. జిల్లా నుంచి ఎగుమతి అయ్యే ప్రాంతాల్లోనూ టమోటా దిగుబడులు అంతంతమాత్రంగానే ఉండటంతో ప్రస్తుతం టమోటాకు ధర పలుకుతున్నట్లు తెలుస్తోంది. కక్కలపల్లి మార్కెట్‌కు రెండు, మూడు వేల బాక్సులకు మించి దిగుబడులు రావట్లేదు. గతంలో ఒక్కో మండీకి పదివేలకుపైగానే టమోటా బాక్సులు వచ్చేవి. శుక్రవారం మార్కెట్‌కు 1,350 టన్నుల కాయలు మాత్రమే వచ్చాయి. కిలో గరిష్ఠంగా రూ.46తో అమ్ముడుపోయాయి. కనిష్ఠంగా రూ.20 పలుకగా.. సరాసరి రూ.34తో అమ్ముడుపోయినట్లు రాప్తాడు మార్కెట్ యార్డు కార్యదర్శి తెలిపారు.

## సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్,డిసెంబర్27: సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఏడాది తరవాత ఛార్జిషీట్ దాఖలు చేసి, మొత్తం 23 మందిపై అభియోగాలు మోపారు. ఛార్జిషీట్‌లో ఏ-11గా సినీ నటుడు అల్లు అర్జున్ పేరు చేర్చారు. 2024 డిసెంబర్ 4న రాత్రి 9.30 గంటల సమయంలో పుష్ప-2 బెనిఫిట్ షో కోసం హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్దకు వచ్చిన చిత్ర కథానాయకుడు అల్లు అర్జున్‌ను చూసేందుకు అభిమానులు ఎగబడటంతో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ క్రమంలో వారిని నిలువరించేందుకు పోలీసులు లాఠీఛార్జి చేయడంతో రేవతి(35) అనే మహిళతోపాటు ఆమె కుమారుడు శ్రీతేజ(9) కింద పడిపోయి జనం కాళ్ల మధ్య నలిగిపోయారు. ఇద్దరూ తీవ్ర గాయాలతో స్పృహ తప్పారు. వెంటనే పోలీసులు వారిని పక్కకు తీసుకెళ్లి సీపీఆర్ చేశారు. హుటాహుటిన ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ తల్లి మృతిచెందారు. కుమారుడి పరిస్థితి విషమంగా ఉండటంతో నిమ్స్‌కు తరలించారు. పుష్ప-2 సినిమా చూసేందుకు మొత్తం నలుగురు కుటుంబ సభ్యులు రాగా... తల్లి కుమారుడు తొక్కిసలాటలో చిక్కుకున్నారు. వారిలో తల్లి మృత్యువాతపడటం విషాదాన్ని నింపింది. తొక్కిసలాటలో మరికొందరు స్వల్పంగా గాయపడ్డారు. ఈ ఘటనపై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు.

## కార్మికులపై కక్ష కట్టినట్లుగా సీఎం వ్యవహారం: హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: డిపెండెంట్ ఉద్యోగుల అంశంలో రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. మొత్తం ఉద్యోగుల్లో సగం మంది డిపెండెంట్ ఉద్యోగులే ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మెడికల్ బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పిందన్నారు. కార్మికులపై కక్ష కట్టినట్లుగా సీఎం రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. "సింగరేణి నిధులను ముఖ్యమంత్రి దుర్వినియోగం చేస్తున్నారు. మెస్సీ టూర్ కోసం సింగరేణి నిధులు ఎందుకు వాడారు? దీనిపై అధికారంలోకి వచ్చాక విచారణ చేయిస్తాం. తప్పు చేసిన వారిని జైల్లో పెడతాం. సింగరేణిని ప్రైవేటుపరం చేసే కుట్ర జరుగుతోంది. తక్షణమే మెడికల్ బోర్డు పెట్టి కార్మికుల పిల్లలకు ఉద్యోగాలకు ఇవ్వాలి. లేదంటే వారితో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇల్లు ముట్టడిస్తాం. జర్నలిస్టుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం. వారికి ధర్నా చేసే హక్కు లేదా.. ప్రశ్నించే హక్కు లేదా? కేసీఆర్ హయాంలో 26 వేల అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చాం. వారి సంక్షేమం కోసం రూ.100 కోట్ల నిధి ఇచ్చాం. డెస్కుల్లో పని చేసే జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వబోమని రేవంత్‌రెడ్డి అంటున్నారు. కార్డులను 26 వేల నుంచి 10 వేలకు తగ్గిస్తున్నారు" అని హరీశ్‌రావు అన్నారు.

## రాష్ట్రాభివృద్ధికి వైకాపా ఆటంకం

మొదటి పేజీ తరువాయి

అమరావతి,డిసెంబరు27 (ఆర్ఎన్ఎ): రాష్ట్రాభివృద్ధికి ఆటంకం కలిగించేందుకు వైకాపా నేతలు ఎంతకైనా దిగజారుతున్నారని హోంమంత్రి వంగలపూడి అనిత విమర్శించారు. జంతు బలులు చేసి.. ఉన్మాదుల్లా తయారవుతున్నారని మండిపడ్డారు. బహిరంగ ప్రదేశాల్లో జంతుబలి చేయడం నేరమని, వచ్చే ఎన్నికల్లో మేం గెలిస్తే మీ పరిస్థితి ఇదేనంటూ నినాదాలు ఇవ్వడం దారుణమని అన్నారు. మాజీ సీఎం జగన్ పుట్టిన
రోజు సందర్భంగా వైసీపీ నేతలు, కార్యకర్తల వికృత చేష్టలపై హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రపంచంలో ఎక్కడైనా పుట్టినరోజు కేకులను వేటకొడవళ్లు, తల్వార్లతో కట్ చేస్తారా అని ప్రశ్నించారు. నడిరోడ్లపై అకారణంగా మూగజీవాల ఉసురు తీసి బలులు, రక్తాభిషేకాలు చేశారని మండిపడ్డారు. వైసీపీ సైకో మూక వికృత చేష్టలు చూస్తుంటే మానవత్వం ఉందా లేదా అనిపిస్తోందన్నారు. అధికారం కోల్పోయిన తరువాత కూడా రాజకీయ ముసుగులో రౌడీయిజం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.
వైకాపా శ్రేణులు ఏం చేసినా.. ఆ పార్టీ నాయకుడు నోరు తెరిచి తప్పని చెప్పడం లేదన్నారు. రాజకీయాలను అడ్డం పెట్టుకొని రౌడీయిజం చేస్తున్నారు. జగన్ ఫ్లెక్సీలకు రక్తాభిషేకం చేయడం ఉన్మాదం కాదా? రాష్ట్రాభివృద్ధికి ఆటంకాలు కలిగించేందుకు కుట్రలు చేస్తున్నారు. చిన్న పిల్లల్ని కూడా సైకోలు, ఉన్మాదుల్లా తయారు చేస్తున్నారని మండిపడ్డారు. టీనేజ్ పిల్లల జీవితాలతో ఆటలు ఆడుకుంటున్నారు. రాజకీయ నేతల ఉద్దేశాలు కూడా పిల్లల తల్లిదండ్రులు ఆలోచించాలని అనిత సూచించారు. ఆస్తి గురించి సొంత తల్లి, చెల్లెలిపై కేసులు పెట్టిన వారు మీ పిల్లల్ని రక్షిస్తారా? పిల్లలు రోడ్డుపైకి వచ్చి.. నరుకుతాం.. చంపుతాం అంటున్నారు. తమ పార్టీ నేతలు చేసింది తప్పని జగన్ చెప్పలేరా అని నిలదీసారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు అనేక దారుణాలు జరిగాయి. అధికారం కోల్పోయినా మరో రకం దారుణాలకు పాల్పడుతున్నారు. ఇలాంటి వాటిని ఖండించలేదంటే జగన్ అసలు మనిషేనా అని అనిత మండిపడ్డారు.
రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడానికి వైసీపీ ముఠా ఎంతకైనా దిగజారుతోందని వ్యాఖ్యలు చేశారు. మూగ జీవాలను బలి తీసుకుని సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్న వైసీపీ పార్టీ ఉన్మాదాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. కళ్యాణదుర్గం, ఉరవకొండ, శింగనమల, రాప్తాడు, కదిరి, పుట్టపర్తి, ధర్మవరం, కుప్పం, గోపాలపురం... ఇలా పలుచోట్ల మేక తలలు నరికి బహిరంగంగా నెత్తురు చల్లిన సంఘటనలు ఉన్నాయన్నారు. మీరు చేస్తున్నది తప్పు అని చెప్పిన గర్భిణీ స్త్రీ మీద వైసీపీ మూక ఉన్మాదుల మాదిరి దాడులు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గర్భిణి మీద వైసీపీ సైకో దాడి జరిగితే ఈ రోజు వరకు జగన్మోహన్ రెడ్డి తప్పు అని ఖండించలేదన్నారు. గర్భిణీపై దాడి చేసిన కేసులో నీచుడిని అరెస్ట్ చేస్తే జనసేన కార్యకర్త అని మరో విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అతను జనసేన కార్యకర్త అయితే జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలలో ఎందుకు పాల్గొంటారని ప్రశ్నించారు.జగన్మోహన్ రెడ్డి రాజకీయ పబ్బం కోసం 20 ఏళ్ళ లోపు యువతని బలితీసుకుంటున్నారని విమర్శలు గుప్పించారు. అధికారంలో ఉన్నప్పుడు డ్రగ్స్‌కు బానిసలుగా మార్చి రాష్ట్ర యువత భవితను నాశనం చేశారని.. ఇప్పుడు రప్పా రప్పా అంటూ వైసీపీ ముఠా యువతను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. రప్పా రప్పా అంటే జైలుకు పంపడం ఖాయమని స్పష్టం చేశారు. కత్తి తీస్తే కటకటాలపాలవడం ఖాయమని వైసీపీ మూక గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. ఇది రాక్షసుడు నడిపే ఆటవిక వైసీపీ పాలన కాదని.. శాంతిభద్రతలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చే చంద్రన్న నాయకత్వంలో నడిచే కూటమి ప్రభుత్వ పాలన అని అన్నారు. ఈ ప్రభుత్వం రాష్ట్రంలో ఎటువంటి హింసను సహించదని, ఉపేక్షించదని హోంమంత్రి అనిత తేల్చిచెప్పారు.

## ఈ ఏడాది హైదరాబాద్ నగరంలో నేరాలు 15 శాతం తగ్గాయి:

మొదటి పేజీ తరువాయి

సైబర్ నేరాలు 8 శాతం, మహిళలపై నేరాలు 6 శాతం తగ్గాయి. పోక్సో కేసులు కూడా బాగా తగ్గాయి. గతేడాది అత్యాచార కేసులు 484 నమోదైతే ఈ ఏడాది 405 నమోదయ్యాయి. కిడ్నాప్ కేసులు గతేడాది 324 నమోదైతే ఈ ఏడాది 166 ఫైల్ అయ్యాయి. ప్రాపర్టీ వివాద కేసులు 64 శాతం మేర తగ్గాయి. నేరాల్లో శిక్షలు పడిన కేసుల సంఖ్య కూడా బాగా పెరిగింది. రోడ్డు ప్రమాదాల సంఖ్య 3,058 నుంచి 2,678కి తగ్గింది.
సైబర్ నేరాల విషయంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలి. ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం సమర్థంగా పనిచేస్తోంది. నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధించాం. డ్రగ్స్ ఫ్రీ సొసైటీ కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోంది. మాదకద్రవ్యాల నియంత్రణకు మరిన్ని టీమ్‌లు ఏర్పాటు చేస్తున్నాం. వచ్చే ఏడాది జోనల్ వారీగా నార్కోటిక్ టీమ్‌లు ఏర్పాటు చేస్తాం. న్యూ ఇయర్ వేడుకల్లో జాగ్రత్తలు పాటించాలి. బహిరంగ వేడుకలు నిర్వహించాలని సూచిస్తున్నాం. మద్యం తాగిన వారు బయటకు రావొద్దని హెచ్చరిస్తున్నాం. కుటుంబ సభ్యులతో ఇళ్లలోనే వేడుకలు చేసుకుంటే మంచిది. రాష్ అండ్ డేంజరస్ డ్రైవింగ్ కట్టడికి మరిన్ని చర్యలు చేపడతాం" అని సజ్జనార్ తెలిపారు.ం

## రాయచోటి మార్పుపై ఎవరూ ఆందోళన చెందవద్దు

మొదటి పేజీ తరువాయి

అన్నమయ్య జిల్లాలోని రాజంపేటను కడప జిల్లాలో కలిపి, రాయచోటిని మదనపల్లి జిల్లాలో కలిపే ప్రతిపాదనలపై ప్రభుత్వం కీలక ఆలోచనలు చేస్తోంది. ఇప్పటికే ప్రకటించిన 3 జిల్లాలతో 29కి పెరగాల్సి ఉన్న జిల్లాల సంఖ్య తాజా ప్రతిపాదనలతో 28కే పరిమితం చేసే దిశగా కసరత్తు జరుగుతోంది. ఈ నెల 29న జరిగే మంత్రివర్గ సమావేశంలో ఈ మార్పులపై తుదినిర్ణయం తీసుకుని 31న తుది గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు సమాచారం.

## వైకుంఠద్వార దర్శనాలకు విస్తృత ఏర్పాట్లు: తితిదే అదనపు ఈవో

మొదటి పేజీ తరువాయి

క్యూలైన్లలో భక్తులు కూర్చునేవిధంగా ఏర్పాట్లు చేయడంతో పాటు తాగునీటి సౌకర్యం, క్యూలైన్లకు అనుసంధానంగా అదనపు శౌచాలయాలు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. చలికాలం కావడంతో క్యూలైన్లలోని పంపిణీ కేంద్రాల్లో అన్న ప్రసాదాలు వేడిగా ఉండే విధంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. భక్తులకు తాగునీరు అందించేందుకు అదనంగా మొబైల్ వాటర్ డ్రమ్స్, మొబైల్ ఫుడ్ వ్యాన్లు అందుబాటులోకి తీసుకొచ్చామని పేర్కొన్నారు.
జనవరి 7 వరకు భూదేవీ కాంప్లెక్స్‌లో ఎస్ఎస్‌డీ టోకెన్ల జారీ రద్దు
వైకుంఠ ద్వార దర్శనాల నేపథ్యంలో వచ్చే భక్తుల రద్దీ దృష్ట్యా డిసెంబర్ 28 నుంచి జనవరి 7వ తేదీ వరకు తిరుపతిలోని అలిపిరి భూదేవీ కాంప్లెక్స్‌లో భక్తులకు ఇచ్చే ఎస్ఎస్‌డీ టోకెన్ల జారీని రద్దు చేసినట్లు తితిదే తెలిపింది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని శ్రీవారి భక్తులు సహకరించాలని తితిదే విజ్ఞప్తి చేసింది.

# స్కానింగ్ సంబంధిత పూర్తి వివరాలు నిర్ణీత నమూనాలో తప్పనిసరిగా నమోదు చేయాలి,

**●మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మధుకర్ డిసెంబర్ 27, 2025: మంచిర్యాల



జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలలో సాంకేతిక వైద్య నిపుణులు, సిబ్బంది, స్కానింగ్ చేసిన వివరాలను నిర్ణీత నమూనాలో తప్పనిసరిగా నమోదు చేయాలని మంచిర్యాల జిల్లా అడ్వైజరీ కమిటీ చైర్ పర్సన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో లింగ నిర్ధారణ పరీక్షలు, పిసిపి ఎంటి యాక్టివ్ పై ఏర్పాటు చేసిన జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. అరుణశ్రీ, జిల్లా పౌర సంబంధాల అధికారి యం.కృష్ణమూర్తి లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో పి సి పి ఎన్ డి టి యాక్ట్ ప్రకారం 53 స్కాన్ కేంద్రాలు పని చేస్తున్నాయని, ఇందులో 4 ప్రభుత్వ పరంగా, 49 ప్రైవేటు స్కానింగ్ కేంద్రాలు స్త్రీ వైద్య నిపుణులు, రేడియాలిస్టులు, సూపర్ స్పెషలిస్టులు ద్వారా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి స్కానింగ్ కేంద్రంలో స్కానింగ్ పరికరము నిర్వహిస్తున్న వైద్యుల వివరములు నమోదు అయి ఉండాలని, అదే విధంగా ప్రతి కేంద్రంలో లింగ నిర్ధారణ పైన తీసుకుంటున్న చర్యల వివరాలపై ఫ్లెక్సీ, పోస్టర్ల ద్వారా అవగాహన కలిగించాలని తెలిపారు. లింగ నిర్ధారణ చేయబడదు, చెప్పబడదు, అడిగిన వారికి, చెప్పిన వారికి యాక్ట్ ప్రకారంగా చర్యలు చేపట్టబడును అని వివరాలను ప్రదర్శించాలని, స్కానింగ్ కేంద్రంలో గర్భవతులకు కుర్చీలు, త్రాగునీటి సౌకర్యము కల్పించాలని, వైద్యుల వివరాలు, రుసుముల వివరాలు గోడ పై అతికించాలని తెలిపారు. గర్భవతుల స్కానింగ్ పూర్తి వివరాలను ఫార్మ్ ఆఫ్ లో నమోదు చేయాలని, స్కానింగ్ చేసుకుంటున్న గర్భవతి సంతకం తీసుకోవాలని, ప్రైవేట్ ఆసుపత్రులు, స్కానింగ్ కేంద్రాలు గర్భవతులకు, తల్లులకు, ఇంటి వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. కమిటీ సభ్యులు అడిగిన ప్రకారంగా మండలాల వారిగా అవగాహన కార్యక్రమాలు



చేపట్టాలని, గోడ ప్రతులు, కరపత్రాలు, స్థానిక ఛానళ్ల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. బర్త్ రూట్ ఆసుపత్రికి సంబంధించిన స్కానింగ్ మెషిన్ ను అప్లోడ్ చేయడం జరిగిందని తెలిపారు. పిసిపి ఎంటి పోర్టల్ లో వచ్చిన వివరాలను తెలియజేసి తగు ఆదేశాలు జారీ చేశారు. మంచిర్యాల జిల్లాలో గర్భవతులకు చేసే స్కానింగ్ మాత్రమే కాకుండా సూపర్ స్పెషాలిటీ వైద్యులు చేస్తున్న వారి స్కానింగ్ వివరములు కూడా మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హీల్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఎన్.జి.ఓ. డా. చుంచు రాజ్ కిరణ్, గైనకాలజిస్ట్ డా. నలుమాసు శ్రీదేవి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, గైనకాలజిస్టు పెడియాట్రిషన్లు, ఫిజీషియన్లు, డిపిఓ ప్రశాంతి, సిహెచ్ఓలు వెంకటేశ్వర్లు, దిశా సమన్వయకర్త రమేష్, సుమన్, సీనియర్ అసిస్టెంట్ హారిక, డిపిహెచ్ఎన్ పద్మ, వసుమతి మార్తా, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# స.హ. చట్టం సమాచారం అప్పీలుపై ఇష్టారాజ్యంగా పెద్దపల్లి ఆర్డీవో కార్యాలయంలో విచారణలు

**- ఆర్డీవో అప్పీల్ పై ఏ విచారణ జరిగిన పౌర సమాచార అధికారులు రావడం లేదు**

**- విచారణకు హాజరు అవ్వాలి పూర్తి సమాచారం తర్వాత ఇస్తాం అంటున్న డివిజనల్ పరిపాలన అధికారి రమేష్**

**- అప్పీలు పై అప్పిలేట్ అధికారి ఆర్డీవో గంగయ్య విచారణ చేయడం లేదు**

జన సముద్రం న్యూస్ డిసెంబర్ 27 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )

భారతదేశంలో ఎక్కడైన సమాచారం కొరకు స.హ. చట్టం దరఖాస్తు చేయగానే సమాచారం ఇస్తారు ఒకవేళ సమాచారం ఇవ్వకపోతే అప్పిలేట్ అధికారికి మొదటి అప్పీలు చేస్తారు. అప్పుడు అప్పిలేట్ అధికారి దరఖాస్తుదారునికి పౌర సమాచార అధికారికి విచారణ నోటీసులను జారీ చేసి హియరింగ్ జరిపి పూర్తి సమాచారాన్ని ఆర్టిఐ దరఖాస్తుదారానికి ఇప్పిస్తారు. ఈ ప్రక్రియ అంతా సమాచార హక్కు చట్టం 2005 నియమ నిబంధనలకు లోబడి జరుగుతుంది. కానీ పెద్దపల్లి జిల్లాలోని పెద్దపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో పూర్తి భిన్నంగా జరుగుతుందని ఈ సందర్భంగా బొబ్బిలి సత్యనారాయణ మాట్లాడుతూ పెద్దపల్లి ఆర్డీవో కార్యాలయంలో మొదటి అప్పీలు చేయగానే సమాచారం ఇప్పించడం పై పౌర సమాచార అధికారికి ఆర్టిఐ దరఖాస్తుదారునికి నోటీసులు జారీ చేస్తారు.



File No. D1/4033/2025 Date: 27.12.2025

Attendance Sheet

| Sl. No. | Name | Address & Cell No. | Signature |
|---|---|---|---|
| 1. | B. Satyanarayana | (Vig) Raghunathpur Peddapalli ... | [illegible] 27/12/2025 |
| Respondents: | | | |
| 1. | K. Ramana Kumar ... | O/o Tahsildar Dharmaram ... | [illegible] |

కానీ ఎప్పుడు పౌర సమాచార అధికారి రావడం లేదని పూర్తి డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లోని పౌర సమాచార అధికారులు కూడా రావడం లేదని వారు ఎందుకు రావడం లేదనే కారణాలు కూడా తెలపడం లేదని వారికి బదులు తాహశీల్దార్ కార్యాలయాల్లో పనిచేసే జూనియర్ అసిస్టెంట్లను , సీనియర్ అసిస్టెంట్లను , రికార్డ్ అసిస్టెంట్, ఇన్చార్జి జిపిఓ లను పంపిస్తున్నారని సమాచార హక్కు చట్టం నియమ నిబంధనలు పాటించడం లేదని తాను పలుమార్లు ఆర్డీవో కార్యాలయంలో విచారణకు హాజరైన సందర్భంలో ఇలా జరిగిందని కోరిన సమాచారాన్ని అసంతృప్తి సమాచారం ఇప్పిస్తున్నారని కొన్ని సందర్భాల్లో పూర్తిగా సమాచారం ఇప్పించడం లేదని తేదీ 27 డిసెంబర్ 2025 శనివారం రోజున బొబ్బిలి సత్యనారాయణ పెద్దపల్లి ఆర్డీవో కార్యాలయంలో మధ్యాహ్నం 3 గంటలకు హాజరైన విచారణలో ధర్మారం మండల తహశీల్దార్ కార్యాలయం పౌర సమాచార అధికారి రాలేదని తాను కోరిన సమాచారం కూడా పూర్తిగా ఇవ్వలేదని ఇలా ఏంటి అని



తెలంగాణ ప్రభుత్వం
రెవెన్యూ శాఖ

నెం D1/4033/2025 రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం, పెద్దపల్లి, తేది. 17.12.2025.

నోటీసు

విషయం: సమాచార హక్కు చట్టం, 2005 - అప్పీల్ - పెద్దపల్లి డివిజన్ - ధర్మారం మండలం - శ్రీ బొబ్బిలి సత్యనారాయణ గారు సమర్పించిన అప్పీలు పై విచారణ జరుపుట - గురించి.

సందర్భం: అప్పీలెంట్ శ్రీ బొబ్బిలి సత్యనారాయణ, తండ్రి రాయమల్లు, నివాసం రాఘవపూర్ గ్రామం, పెద్దపల్లి మండలం గారి అర్జీ తేది: 10.12.2025.

****

పై సందర్భము ద్వారా అప్పీలెంట్ శ్రీ బొబ్బిలి సత్యనారాయణ, తండ్రి రాయమల్లు, నివాసం రాఘవపూర్ గ్రామం, పెద్దపల్లి మండలం గారు సమాచార హక్కు చట్టం -2005 సెక్షన్ 6(1) ప్రకారం తహశీల్దార్ కార్యాలయము, ధర్మారం గారి యందు తేది: 24.10.2025 రోజున సమాచారం కోరగా ప్రజా సమాచార అధికారి, తహశీల్దార్ కార్యాలయము, ధర్మారం గారు సమాచారం ఇవ్వనందున సమాచార హక్కు చట్టం - 2005, సెక్షన్ 19(1) ప్రకారం ఈ కార్యాలయంలో అప్పీల్ సమర్పించియున్నారు.

కావున అట్టి విషయమును సమాచార హక్కు చట్టం - 2005, సెక్షన్ 19(1) ప్రకారం ఈ కార్యాలయంలో తేది: **27.12.2025** రోజున మధ్యాహ్నం **3.00** గంటలకు విచారణ జరుపబడును. కావున సకాలంలో హాజరు కాగలరు అని తెలియజేయనైనది.

సం/-
అప్పీలెట్ అధికారి &
రెవెన్యూ డివిజనల్ అధికారి
పెద్దపల్లి

దీని ప్రతి:
1. అప్పీలెంట్ శ్రీ బొబ్బిలి సత్యనారాయణ, తండ్రి రాయమల్లు, నివాసం రాఘవపూర్ గ్రామం, పెద్దపల్లి మండలం గారికి, సెల్ నెం.9493874241.
2. శ్రీయుత ప్రజా సమాచార అధికారి & నాయబ్ తహశీల్దార్, తహశీల్దార్ కార్యాలయము, ధర్మారం గారికి పూర్తి సమాచారంతో సకాలములో హాజరు కాగలరని ఆదేశించనైనది.

//ని.ప్ర.ఉ.ద్వారా//
డివిజనల్ పరిపాలన అధికారి 17.12.25
పెద్దపల్లి

అడిగితే డివిజనల్ పరిపాలన అధికారి రమేష్ మీరు హాజరయ్యారు కదా పూర్తి సమాచారం తర్వాత ఇస్తామని తెలిపారు. పౌర సమాచార అధికారి రాకపోవడం మేము చూసుకుంటాము మీకు సంబంధం లేదని మాట్లాడారు. ఈ విషయంపై బొబ్బిలి సత్యనారాయణ మాట్లాడుతూ తల్లిదండ్రుల పోషణ సంక్షేమం సంరక్షణ చట్టం 2007 ద్వారా ట్రిబునల్లో జరిగే విచారణలకు తల్లిదండ్రులు వాళ్ళ కుమారులపై కూతుర్లపై ఫిర్యాదులు ఇస్తే వారికి పెద్దపల్లి ఆర్డీవో కార్యాలయం వారు వారి కుమారులకు కూతుళ్లకు నోటీసులు జారీ చేసిన సందర్భంలో కుమారులు కూతుర్లు కాకుండా మనుమలు మనుమరాళ్ళు విచారణకు వస్తే పెద్దపల్లి ఆర్డిఓ గంగయ్య , డివిజనల్ పరిపాలన అధికారి రమేష్ విచారణ చేస్తారా ?అంటూ పెద్దపల్లి ఆర్డీవో కార్యాలయం ఆర్టిఐ సెక్షన్ అధికారుల నిర్లక్ష్యంపై సమాచార హక్కు చట్టం 2005 నియమ నిబంధనలకు లోబడి ముందుకు వెళ్తానని బొబ్బిలి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 27 రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ రిపోర్ట్ రెడ్డిమల్ల నర్సయ్య

మేడిపల్లి మండలం పోరుమల్ల గ్రామానికి చెందిన బిఆర్ఏస్ సీనియర్ నాయకులు దోనకంటి ప్రమోద్ రావు తండ్రి దోనకంటి కృష్ణారావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పోరుమల్ల గ్రామనికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త చొప్పరి రాజు తల్లి చొప్పరి రాజుగంగు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి



సంతాపాన్ని తెలియజేశారు వారి వెంట గ్రామ శాఖ అధ్యక్షుడు నారాయణ గౌడ్ ఏలేటి తిరుపతిరెడ్డి మహమ్మద్ అజీముద్దీన్ చిట్యాల రాజేందర్ జలంధర్ గౌడ్ ముద్రకోళ్ల శ్యామ్ తాండ్ర మధు సోమనపల్లి అరవింద్ భోప్పారపు రాములు మూడపల్లి మల్లేష్ చొప్పరి నవీన్ బొమ్మెన నరేష్ బేతి రాజేందర్ తదితరులు ఉన్నారు.

# మల్కాజిగిరిలో సామూహిక వివాహాల విస్తృత ఏర్పాట్లు...

మేడ్చల్ మల్కాజ్గిరి,27 డిసెంబర్, జనసముద్రం న్యూస్

వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా మల్కాజిగిరి నియోజకవర్గం ఆనంద్ బాగ్ బృందావన్ గార్డెన్స్ లో ఆనంతపూర్ బ్లాక్‌లో ఈ నెల 30వ తేదీ మంగళవారం నుండి సామూహిక వివాహాలు ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని బ్లాక్ ప్రధాన కార్యాలయంలోని కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

ఈ సామూహిక వివాహ కార్యక్రమంలో సుమారు 4 కోట్ల రూపాయల వ్యయంతో వధూవరుల వివాహాలు జరగనున్నాయి. వివాహానికి హాజరయ్యే జంటలకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. వధూవరులకు తోమాల సెట్, అక్షింతలు, ఉంగరాల సెట్, కళ్యాణోత్సవ సామగ్రి, వస్త్రాలు తదితరాలను ఉచితంగా అందజేస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని




తెలిపారు. ఈ వివాహాలు డిసెంబర్ 28వ తేదీ నుంచి 30వ తేదీ వరకు కొనసాగనున్నట్లు స్పష్టం చేశారు. పేద, నిరుపేద కుటుంబాలకు ఈ సామూహిక వివాహాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఇతర వివరాల కోసం 93483 42021 నంబర్ కు ఫోన్ చేయవలసిందిగా నిర్వాహకులు తెలిపారు.

# అర్హులైన జర్నలిస్టులకు అక్కడేషన్ తప్పనిసరి ఇవ్వాలి

**●ఎల్కతుర్తి మండల ప్రెస్ క్లబ్ డిమాండ్**

ఎల్కతుర్తి డిసెంబర్ 27(జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ సభ్యులు శనివారం రోజు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ఉపాధ్యక్షులు కమిటీ సభ్యులు హాజరై జర్నలిస్టుల సమస్యలపై చర్చించుకోవడం జరిగింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ ఎంఎస్ నెంబర్ 252 లోని లోపాలను వెంటనే సవరించి అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని ఎల్కతుర్తి మండల ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న జీవో నెంబర్ 252 నిబంధనల వల్ల గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న జర్నలిస్టులతో పాటు చిన్న పత్రికలకు కూడా తీవ్ర అన్యాయం జరుగు తుందని ఆవేదన వ్యక్తం చేశారు.క్షేత్రస్థాయిలో వార్తలు సేకరిస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకు వస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం నిబంధనలను సరళీకృతం చేయాలని కోరుతూ




అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకు అక్రిడేషన్ తో పాటు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందే విధంగా నాయకులు కానీ సంస్థలు కానీ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి జీవో నెంబర్ 252 లోని లోపాలను ప్రభుత్వం దృష్టికి తీసుక వెళ్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు ప్రతి ఒక్క జర్నలిస్టుకు చిన్న పెద్ద తేడా లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి అక్రిడియేషన్ అందే విధంగా ప్రభుత్వం దృష్టి సాధించాలని ఈ సందర్భంగా కోరారు లేనిపక్షంలో జర్నలిస్ట్ సంఘాలతో ఏకమై జర్నలిస్టులు అందరూ రోడ్లపైకి వచ్చి ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండల ప్రెస్ క్లబ్ సభ్యులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతను నిట్ట నిలువున దోపిడీ చేస్తున్నారు

**●ఆఫీసర్లు అలర్ట్ అయ్యి తగు చర్యలు తీసుకోవాలి**

**●తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్**

ఎల్కతుర్తి డిసెంబర్ 27 (జనసముద్రం)

జిల్లాలో పలు విత్తన కంపెనీలు వరి విత్తన ఉత్పత్తి కోసం రైతులకు మేల్ ఫిమేల్ ఓపి వెరైటీ వరి విత్తన ఉత్పత్తి చేయిస్తున్నారని అయితే కొందరు ఆర్గనైజర్లు అన్నదాతను నిట్ట నిలువున దోపిడీ చేస్తున్నారని ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ ఉమ్మడి కరీంనగర్ జిల్లాల అధ్యక్షుడు హింగే భాస్కర్ పేర్కొన్నారు. రైతుల నుండి ధాన్యం కొనేటప్పుడు బస్తాకు కిలో, మట్టికి కిలో, అని ఒక బస్తాకు రెండు కిలోల ధాన్యం కోత విధిస్తున్నారని ఆరోపించారు. ఇప్పుడు కోత సమయంలో హార్వెస్టర్లతో కోస్తున్నారు ఎండబెట్టుటకు ఫరదాలు వేసి ధాన్యాన్ని ఎండబెడుతున్నారని ఇలాంటి అప్పుడు మట్టి ఎక్కడ కలుస్తుంది..? అని ప్రశ్నించారు. పూర్వకాలంలో మనుషులతో కోయించి ఎడ్లతో బంతి కొట్టినప్పుడు కళ్ళములో పరదాలు వేసేవారు కాదు అప్పుడు పరదాలు లేవు..? కాబట్టి అప్పుడు ధాన్యంలో మట్టి కలిసేదని వివరించారు. మట్టికి కిలో అనేది వెంటనే తీసివేయాలని కోరారు. వెంటనే ప్రభుత్వం స్పందించి బాధ్యులైన కంపెనీల పై సీడ్ ఆర్గనైజర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ దోపిడి సీడ్ ఆర్గనైజర్లు కంపెనీలు కలిసి ఆడుతున్న నాటకం పై ప్రభుత్వం స్పందించి బాధ్యులైన ఆర్గనైజర్లపై సీడ్ కంపెనీలపై దీనికి సహకరిస్తున్న మార్కెటింగ్ శాఖ



వ్యవసాయ శాఖ అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో దీనిపై రైతులకు న్యాయం జరిగే వరకు పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కొంతమంది రైతులు తన దృష్టికి ఈ విషయాలను తీసుకొచ్చారని అన్నారు. ఒకే కంపెనీకి చెందిన ఇద్దరు ఆర్గనైజర్లు ఒకరు ఒకరకంగా, మరొకరు మరోరకంగా, దోపిడి చేస్తున్నారని ఆరోపించారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను మధ్యలో వారు దోచుకుంటున్నారని దీనిమీద అధికారులు స్పందించి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని ఈ సందర్భంగా భాస్కర్ కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికేల కిషన్ రావు, జిల్లా సలహా దారుడు సుకినే సుధాకర్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు హింగే రవీందర్, జిల్లా కార్యదర్శి సురావు బాబు రావు తదితరులు పాల్గొన్నారు.

# అంశా బాయ్ కుటుంబ నికి అండగా ఉంటాం

**●మృత్యురాలు వారి కుటుంబసభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సాయం**

**హీరే కార్ శ్రీను**

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:



భువనగిరి పట్టణం లోని స్థానిక ప్రగతి నగర్ లో హీరే కార్ శ్రీను ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు శ్రీ రేణుక ఎల్లమ్మ ఆరెకటిక సంఘం అధ్యక్షులు హీరే కార్ శ్రీను వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి పదివేల ఆర్థిక సాయం అందజేయడం ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని అన్నారు ఈ కార్యక్రమంలో శేఖర్ శ్రీకాంత్ రాజేశ్వర్ నరేష్ జయ మోహన్ శ్రీను బన్సీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు బోధనలు అనుసరణీయం..

●క్రిస్మస్ వేడుకల్లో కేక్ కట్ చేసి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు..

యాదాద్రి భువనగిరి జిల్లా జన సముద్రం న్యూస్/-






భువనగిరి మండలంలోని పెంచికలపాడు గ్రామం క్రిస్టమస్ వేడుకల్లో మండలాల అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ పోస్టర్ జాన్ ప్రసాద్ గారి ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథి కొత్తగూడెం భద్రాచలం జిల్లా కాంగ్రెస్ పార్టీ అజ్వర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ గ్రామ సర్పంచ్ మల్లికార్జున రెడ్డి పాల్గొని ప్రతేక్య ప్రార్ధనాలు నిర్వహించి,కేక్ కట్ చేసి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ యేసు ప్రభువును ప్రార్థించటం జరిగింది. ఈ వేడుకల్లో ఈ సందర్భంగా ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ యేసుప్రభు జననం అందరి యొక్క పాపాలను విడగొడుతూ మనలో వెలుగులను నింపే మన అందరిని కూడా సుఖ సంతోషాలతో ఉండాలని ఆ యేసయ్య ఈ లోకానికి వచ్చారు ఆ యేసు ప్రభు ఈ ప్రపంచ శాంతి కొరకు ఆయన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా మన అందరి యొక్క పాపాలను వీడడం కోసమే యేసయ్య జననం జరిగింది యేసుప్రభు యొక్క జన్మదిన వేడుకలను ప్రపంచవ్యాపతంగా అన్ని దేశాల్లో కూడా ప్రజలు చేసుకునే పండుగ ఏది అంటే క్రిస్మస్ పండుగ కాబట్టి ఆ క్రిస్మస్ ను డిసెంబర్ మాసంలో ఎంతో ఘనంగా ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటాము అందులో భారత దేశంలో ప్రత్యేకంగా అన్ని కులాల వాళ్ళ అన్ని మతాల వాళ్ళు క్రిస్టియన్ సోదరులు సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ క్రిస్టియన్స్ తో పాటు హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు, అందరం కూడా ఈ పండుగను జరుపుకొని ప్రపంచ శాంతి తో పాటు భారతదేశంలో కూడా శాంతిని నెలకొల్పే విధంగా ఆ యేసయ్యను కోరుకుంటున్న అదేవిధంగా భారతదేశంలో కూడా నూతనంగా యొక్క ప్రభుత్వాలు కూడా ఈనాడు మన యొక్క స్వేచ్ఛ మన మతం యొక్క బావ జాలాలను కూడా వెలుగును నింపించుకునే ప్రయత్నంలో కొన్ని ఇబ్బందులు వస్తా ఉన్నాయి. ఆ భగవంతుని ప్రార్థిద్దాం కచ్చితంగా మన యొక్క హక్కులను కాల రాయకుండా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఇచ్చినటువంటి ఎవరి మతాలను వాళ్ళు ప్రేమించి పూజించుకునే విధంగా నూతనంగా వచ్చేటువంటి పరిస్థితులను ఆ యేసయ్య గత ప్రభుత్వంలో వచ్చినటువంటి ప్రభుత్వాలు ఏ రకంగా రాజ్యాంగాన్ని నడిపినయో అదేవిధంగా ప్రభుత్వాలు వచ్చే విధంగా ఆ భగవంతుడు యేసయ్య మమ్మల్ని ఆశీర్వదించాలని రావడం కోసం మనందరం కోరుకుంటూ అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలపడం జరిగిందిఈ కార్యక్రమంలో పెంచికలపాడు గ్రామ సర్పంచ్ మల్లికార్జున్ రెడ్డి , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి , బాలేశ్వర్ పాస్టర్ దినకర్ , జాన్ పాడ్, ఉప సర్పంచ్ నరసింహ మాజీ సర్పంచ్ రైతు నాయకులు సిరి వేణు ఎల్లన్న , రామచంద్రపురం ఉపసర్పంచ్ చందు , వార్డ్ నెంబర్ మహేందర్ పాలడుగు శేఖర్ తదితరులు పాల్గొనడం జరిగింది

# ఈ వసతులన్నీ కల్పించండి

●జర్నలిస్టు సంఘాల (జేఏసీ) ఐక్య కార్యాచరణ కమిటీ తీర్మానం

హైదరాబాద్ జనసముద్రం న్యూస్:



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించిన ప్రసార సాధనాలలో పనిచేసే వారందరికీ అక్రెడిటేషన్ కార్డు, తెల్ల రేషన్ కార్డు, ఉచిత విద్య, వైద్యంతో పాటు జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్, 60 ఏళ్ళు పై బడిన వారందరికీ పెన్షన్ పథకం, ఉచిత బస్ ప్రయాణం ఏర్పాటు చేయాలని, సుమారు 40 వేల మంది జర్నలిస్టులతో మహా జాతర నిర్వహించాలని, ఆ కార్యక్రమానికిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఆహ్వానించి, జర్నలిస్టులు ఇద్దరి వ్యక్తుల చేతుల్లో కీలుబొమ్మలం కాదంటూ సభ ఘనంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ తీర్మానం చేసింది.

సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో శనివారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా 48 సంఘాలు పాల్గొన్నాయి. ఈ సమావేశంలో ప్రారంభోపన్యాసం చేసిన పాశం యాదగిరి మాట్లాడుతూ సోషల్ మీడియాను బ్యాన్ చేయాలనే అంతర్గత ఉద్దేశంతో ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని, అందులో భాగంగా అక్రెడిటేషన్ నాటకానికి తెర లేపిందని, జివో 252ను వెంటనే తప్పులన్నంటినీ సరి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అధ్యక్షోపన్యాసం చేసిన మామిడి సోమయ్య మాట్లాడుతూ గత పాతేకేళ్ళ క్రితం ఉన్న సమస్యలే నేటికీ ఉన్నాయని, సాంకేతికంగా అభివృద్ధి చెందిన ఈ కాలంలో అసలు సమస్యలే లేకుండా ప్రభుత్వం ముందుకు వెళ్ళాలని ఆయన కోరారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు కే.కోటేశ్వర్ రావు మాట్లాడుతూ ఈ ప్రభుత్వ ఏర్పాటులి కేబుల్ టీవీ, సోషల్ మీడియా, డిజిటల్ మీడియా పాత్ర మరువలేనిదని, గతంలో జర్నలిస్టుల వ్యతిరేకంగా ఉన్న అన్ని జీవోలను అంచెలంచెలుగా ఢిల్లీలో ధర్నాలు చేసి వాటిని రద్దు చేయించామని, ఇప్పుడు జరుగుతున్న అక్రెడిటేషన్ రాద్దాంతాలకు వెంటనే ఆపు చేయాలని, సమస్యని సామరస్య పూర్వకంగా పరిష్కారించాలని ఆయన అన్నారు.ప్రత్యేక అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ప్రముఖ పరిశోధన పాత్రికేయులు అనంచిన్ని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జర్నలిస్టులు అందరూ తమ చేతుల్లో ఉన్నారని చెప్పుకొని పదవులు పొందుతున్నారని, వీళ్ళ అవకాశ వాద రాజకీయాల కారణంగా ప్రభుత్వం కళ్ళు కప్పి పబ్బం గడుపుకుంటున్నారని, పాతికేళ్ళుగా ఏం చేయలేక, ఎవరు అధికారంలో ఉంటే వారికి భజన చేస్తూ కాలం వెళ్ళదీస్తున్నారని, జర్నలిస్టుల మహా జాతరతో వాళ్ళ బతుకు బయట పెడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పులిపలుపుల ఆనందం, కె.కరుణాకర్, వెంకటరత్నం, కోలా శ్రీనివాస్,కన్నూరి రాజు, పడాల వంశీ, ఖమ్మంపాటి సాయి చందర్ గౌడ్, ఆర్. శ్రీనివాస్ గౌడ్, కందుకూరి యాదగిరి, బి.రమేష్ కుమార్, ఎం. శ్రావణ్ కుమార్, బందేల రాజశేఖర్, కొండా శ్రీనివాస్, తన్నీరు శ్రీనివాస్, ఏఐడబ్ల్యూజెఏ ప్రతినిధులు సిహెచ్. వెంకటేశ్వర్లు, పురుషోత్తం, రాజు నరసింహ, డివిఐన్. ప్రసాద్, టిజేఎస్ఎస్ ప్రతినిధులు ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి కీర్తి సంతోష్ రాజ్, బాపట్ల కృష్ణమోహన్, మహిళా కోఆర్డినేషన్ మమతారెడ్డి, భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాజనర్సింహ, సి. హెచ్.శ్రీధర్, ఎం.పురుషోత్తం, డా.కే.అంజిరెడ్డి, పి.సుధాకర్ గౌడ్, వి.నరేష్, పి.అశోక్ గౌడ్, నీలం బాలరాజ్, కే.రవీందర్ గౌడ్, సత్యం రాంపల్లి, వెంకట యోగి రఘురాం, మహేష్ కుమార్, సంతోష్ కుమార్, బి.ఎన్.చారి, రాజు, రియాజ్, ఎం.డి.కరీం,సవల్కేర్ శ్రీధర్, మెడిశెట్టి వెంకటేశ్వర్, ఎస్.శ్రీనివాస్ రావు, ప్రమోద్ కుమార్, జె.బాలకృష్ణ, నరేష్ బుచ్చి రెడ్డి, ఎస్.శివప్రసాద్ గౌడ్,లక్ష్వద్దీన్, శోభన్ బాబు, వేణుగోపాల్ , ఆర్.వి.ఎల్.ఎన్.ప్రసాద్, దారం జగన్నాథం రెడ్డి, నంబి పర్వతాలు, సి. హెచ్.శ్రీనివాస్, రవికాంతి శ్రీనివాస్, కె.బాబురావు, వివిధ జిల్లాల ప్రతినిధులు, తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.

జేఏసీ కమిటీ సభ్యులు కన్వినర్లుగా కే.కోటేశ్వర్ రావు, మామిడి సోమయ్య, అనంచిన్ని వెంకటేశ్వరరావు, పులిపలుపుల ఆనందం, రావికంటి శ్రీనివాస్, మమతా రెడ్డి, బైసా సంగీత.

కో-కన్వీనర్లుగా శ్రీనివాస్, చింతల శ్రీనివాస్, కందుకూరి యాదగిరి, సత్యం గౌడ్, లాయఖుద్దీన్, పురుషోత్తం , చింతకాయల వెంకటేశ్వర్లు, రాజనర్సింహ, డి.ఎల.ప్రసాద్ లతో పాటు పలువురు కో-ఆర్డినేటర్లతో జాయింట్ యాక్షన్ కమిటీ ఈ సందర్భంగా ఏర్పడింది.

జేఏసీ కమిటీలో టిజేఎస్ఎస్

జర్నలిస్టుల ఐక్య కార్యాచరణ కమిటీలో తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సంక్షేమ సంఘం (టిజేఎస్ఎస్) నుంచి అధ్యక్షులు అనంచిన్ని వెంకటేశ్వరరావు, మహిళల విభాగంలో మమత రెడ్డి, బైసా సంగీత, సోషల్ మీడియా ఇంఛార్జి బాపట్ల కృష్ణ మోహన్ ఎంపిక కావడం పట్ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ హర్షం వ్యక్తంచేశారు.

## ఇచ్చిన మాట నెరవేర్చిన సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి

●ఊళ్ళో ఒక్క కోతి ఉండడానికి వీళ్ళేదని కరాఖండిగా చెప్పిన సర్పంచ్

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా



భువనగిరి మండలం బి ఎన్ తిమ్మాపురం గ్రామం లో కోతుల బెడద ఎక్కువగా అయ్యి ప్రజలు నానా ఇబ్బందులు పడటాన్ని చూడలేక చలించిపోయి ఇచ్చిన మాట ప్రకారం ఊర్లో నుండి కోతుల నివారణకు చర్యలు తీసుకోవడం జరిగింది..

## అనుచరుడు రాజా నాయక్ తండ్రి అంత్యక్రియల్లో పాల్గొన్న చిలువేరు సమ్మి గౌడ్..

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 27



మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని సబ్ స్టేషన్ తండాకి చెందిన వాంకుడోత్ రాజా నాయక్ తండ్రి వాంకుడోత్ బిచ్చ నాయక్ అనారోగ్యంతో మరణించగా సమ్మయ్య గౌడ్ కి విషయం తెలిసిన వెంటనే స్పందించిన చిలువేరు సమ్మయ్య గౌడ్ తన అనుచరుడు రాజా ఇంటికి చేరుకొని బిచ్చ నాయక్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళి అర్పించి ఆ భగవంతుని సన్నిధిలో వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, బాధితుడి కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం చెప్పారు..మృతుడి కుటుంబానికి అన్ని వేళల అండగా ఉంటానని భరోసా కల్పించారు.. తండా వాసులు ప్రతీ కుటుంబం అన్నీ పనులు మానుకొని బిచ్చా నాయక్ అంత్యక్రియల్లో పాల్గొనడం రాజా నాయక్ మంచి తనానికి నిదర్శనం.ఈ కార్యక్రమంలో ఎర్రం శెట్టి అశోక్,రాజయ్య గౌడ్ రవి, సురేష్ నాయక్, బీల్యా నాయక్, తరుణ్,తండా వాసులు మొత్తం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ..

# భారతమాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు గారిని కలిసిన భక్త రామదాసు గారి వారసులు.





జన సముద్రం న్యూస్ డిసెంబర్ 27 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.

దివ్య క్షేత్రం భద్రాచలంలో వైకుంఠ ఏకాదశి, దశావతార మహోత్సవాలు జరుగుతున్న సందర్భంగా, ప్రముఖ వాగ్గేయకారుడు భద్రాచలం రామాలయం నిర్మాత భక్త రామదాసు గారి 11వ తరం వారసులు శ్రీ కంచర్ల వెంకటరమణ శనివారం భారత మాజీ ఉపరాష్ట్రపతి శ్రీ వెంకయ్య నాయుడు గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. వైకుంఠ ఏకాదశి ఉత్సవాల గురించి వారికి తెలియజేశారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో వెంకయ్య నాయుడు గారి నివాసంలో కలసిన కంచర్ల వెంకటరమణ స్వామివారి ప్రసాదం, అక్షింతలు భారత మాజీ ఉపరాష్ట్రపతి గారికి అందించి సాలువాతు సత్కరించారు. రామాలయ క్షేత్ర మహత్యం పుస్తకాన్ని శ్రీ వెంకయ్య నాయుడు గారికి అందజేశారు. ఈ మధ్య జరుగుతున్న రామాలయ వివాదం గురించి పెద్దలు వెంకయ్య నాయుడు గారి దృష్టికి తీసుకువచ్చినట్లు తెలుస్తోంది.

## ఎల్కతుర్తి మండల ప్రెస్ క్లబ్ సభ్యులను సన్మానించిన హింగే భాస్కర్





●టీఆర్ఆర్ఎస్ హనుమకొండ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్

ఎల్కతుర్తి, డిసెంబర్ 27(జనసముద్రం)

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని కాకతీయ వనవిహార్‌లో తెలంగాణ రైతు రక్షణ సమితి (టీఆర్ఆర్ఎస్) ఆధ్వర్యంలో మండల విలేకరులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీఆర్ఆర్ఎస్ హనుమకొండ, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై పాత్రికేయ మిత్రులను సన్మానించారు.ఈ సందర్భంగా ఎల్కతుర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సాతూరి చంద్రమౌళి, గౌరవ అధ్యక్షులు కందుకూరి రాజన్న, ఉపాధ్యక్షులు చిర్ర ఉదయ చందర్, శ్రీ రామోజీ సతీష్ చారి, ప్రధాన కార్యదర్శి సిద్ధాంతి సదానిరంజన్, సహాయ కార్యదర్శి కోలిపాక శ్రీనివాస్,జూపాక శ్రీనివాస్, కోశాధికారి కందుకూరి మహేశ్వర చారి పాల్గొన్నారు.అలాగే కార్యవర్గ సభ్యులు , అంబాల ప్రవీణ్, నరేష్ బెజ్జంకి, బొంకూరి వంశీ, చిలుముల ప్రమోద్, ఎర్రోళ్ల రాజబాబు, అడ్డూరి అనిల్, కర్రె తిరుపతి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం:

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 27




మహబూబాబాద్ జిల్లా లో దేశమాంతటా నిర్వహిస్తున్నటువంటి బాల్ వివాహ్ ముక్త్ భారత్ 100 రోజుల విస్తృత ప్రచార కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారు శనివారం మహబూబాబాద్ మండలం ముడుపుగల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల్య వివాహలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి. రాజకృష్ణ మాట్లాడుతూ.. బాల్య వివాహాల దుష్పరిణామాలు , బాల్య వివాహాల నిషేధ చట్టం 2006 ప్రకారం అమ్మాయికి 18 ఏళ్ళు, అబ్బాయికి 21 ఏళ్లలోపు వారికి వివాహం చేయడం నేరమని వివరించారు., బాల్య వివాహం జరుగుతున్నట్లు తెలసిన వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1098కు సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం బాల కార్మికుల నిర్మూలన మరియు నిషేధ చట్టం, ఫోక్సో చట్టాల గురించి వివరించారు. ఇతర న్యాయ పరమైన సలహాలు, సహాయం కొరకు నల్సా టోల్‌ఫ్రీ నంబర్ 15100, ఫిర్యాదులు చేయవచ్చని సూచించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ బాల్య వివాహాలు, అక్రమ రవాణా ఫోక్సో తదితరాలపై రూపొందించిన లఘు చిత్రాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బాటసారులకు, పేదవారికి ఆకలి తీరుస్తున్న భోజన పథకం : సిపిఐ నాయకులు.

మేడ్చల్ మల్కాజిగిరి,

27 డిసెంబర్, జన సముద్రం న్యూస్..




మల్కాజిగిరి చౌరస్తాలో జిహెచ్ఎంసి ఏర్పాటుచేసిన ఇందిరమ్మ భోజన క్యాంటీన్ వద్ద సిపిఐ శతజయంతి ఉత్సవాల నిర్వహిస్తున్న సందర్భంగా శనివారం సిపిఐ నాయకులు ఐదు రూపాయల భోజనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు రూపాయల భోజన పథకం అద్భుతం అని, ఎంతోమంది బాటసారులకు, పేదవారికి ఈ భోజన పథకం ఆకలి తీరుస్తుందని కొనియాడారు. ఈ పథకం ఇంకా కొన్ని చోట్లకు విస్తరిస్తే బాగుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు సిహెచ్ దశరథ్, సిపిఐ మండల కార్యదర్శి యాదయ్య గౌడ్, సహాయ కార్యదర్శిలు కాసర్ల నాగరాజు, కె. అశోక్, జన్ను రాములు, పి. సత్యనారాయణ, సయ్యద్ యూసుఫ్ , హుస్సేన్ ఈ. వెంకటేష్ ,జె వెంకటరమణ, కలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# గణిత టాలెంట్ టెస్ట్ లో ఇల్లూరు విద్యార్థిని ప్రభంజనం

జనసముద్రం న్యూస్

మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్...




ఈరోజు మండల స్థాయిలో జరిగినటువంటి గణిత టాలెంట్ పరీక్షలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇల్లూరు గ్రామం విద్యార్థిని షేక్ జుభేదా తృతీయ బహుమతి సాధించింది ఈ విద్యార్థిని విజయం సాధించటం పట్ల మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్ గారు, ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు గారు, ఇతర ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు,ఆ విద్యార్థిని అభినందించారు అదేవిధంగా ఈ విద్యార్థిని డిస్టిక్ లెవెల్ లో జరిగే గణిత టాలెంట్ టెస్ట్ కు ఎంపిక కావడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారులిఈ ప్రైజ్ రావడానికి కృషి చేసిన గణిత ఉపాధ్యాయులు ఆవులు రాంబాబు గారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు

## తమిళనాడు ప్రముఖ పారిశ్రామికవేత్త ఎస్.ఆర్. గోపాల్‌కు ఘన సన్మానించిన

- **హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా" జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళపల్లి హుస్సేన్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 27

మహబూబాబాద్ జిల్లా

హైదరాబాద్‌లోని డిసెంబర్ 27 శనివారం నెక్లెస్ రోడ్ ట్యాంక్ బండ్ పరిసరాల్లో గల ఫుడ్ కోర్ట్ హోటల్‌లో శనివారం ఒక ప్రత్యేక కార్యక్రమం జరిగింది. తమిళనాడుకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, కిచెన్ మ్యానుఫ్యాక్చరింగ్ డైరెక్టర్ మరియు పెమ్మసాని వెంకటరత్నం అడ్వైజర్ సన్నిహితులు ఎస్.ఆర్. గోపాల్ ని "హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా" జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళపల్లి హుస్సేన్ మర్యాదపూర్వకంగా కలిసి, ఘనంగా సన్మానించారు.మానవ హక్కుల పరిరక్షణలో టీమ్ కృషి ప్రశంసనీయం.?ఈ సందర్భంగా డాక్టర్ మంగళపల్లి హుస్సేన్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మరియు తమిళనాడు రాష్ట్రాలలో తమ హ్యూమన్ రైట్స్ టీమ్ సభ్యులు చేస్తున్న సామాజిక సేవలను వివరించారు. ముఖ్యంగా సమాజంలో అణగారిన వర్గాల కోసం, హక్కుల పరిరక్షణ కోసం తీసుకువస్తున్న మార్పుల గురించి ఆయన వివరించారు.

పూర్తి మద్దతు ఉంటుందని హామీ

సన్మానం అనంతరం ఎస్.ఆర్. గోపాల్ మాట్లాడుతూ.. సమాజ హితం కోరి హ్యూమన్ రైట్స్ టీమ్ చేస్తున్న కార్యక్రమాలు ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. భవిష్యత్తులో ఈ సేవా కార్యక్రమాలకు తన వంతు అండదండలు ఎప్పుడూ ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్ పర్యటనలో డాక్టర్ హుస్సేన్ రాజుని కలవడం పట్ల ఆయన ప్రత్యేక ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సామాజిక సేవా రంగంలో చురుగ్గా పాల్గొనే పలువురు నాయకులు కందికొండ గిరిజారాణి తెలంగాణ రాష్ట్ర ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ సభ్యురాలు,?భానోత్ చిట్టిబాబు, జిల్లా కమిటీ సభ్యులుఎం. నాగరాజు,ఎస్.ఆర్. దొరస్వామి, బి. చంద్రయ్య,పరంధామం తదితరులు పాల్గొన్నారు

## మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం భారీ ఎత్తున నిరసన కార్యక్రమం

- **బిజెపి ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం కార్యక్రమం...**
- **నూతన ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపు...**



బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, డిసెంబర్ 28:

యూపీఏ హయాంలో ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్ పేద బడుగు బలహీన వర్గాల కోసం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. కానీ బీజేపీ ప్రభుత్వం ఆ చట్టాన్ని గాంధీ పేరును లేకుండా రద్దు చేయడానికి ఒక బిల్లును లోక్ సభలో ఆమోదించడం ద్వారా బీజేపీ ప్రభుత్వం ఒక ఆందోళనకరమైన, ఉద్దేశపూర్వక చర్య తీసుకుంది. ఇది ఒక సాధారణ శాసన ప్రక్రియ కాదు. ఇది ఒక చారిత్రాత్మక, హక్కుల ఆధారిత ప్రజా చట్టాన్ని బలహీనపరచడానికి, భారతదేశపు అత్యంత గుర్తింపు పొందిన సంక్షేమ చట్టం నుండి మహాత్మా గాంధీ పేరును, విలువలను తొలగించడానికి ఒక పథకం ప్రకారం వేసిన రాజకీయ ఎత్తుగడ దీనిపై కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. అందులో భాగంగా సోమవారం మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది. కావున ఈ కార్యక్రమానికి మండలంలోని నూతన ప్రజా ప్రతినిధులు,వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ నాయకులు, మహిళా, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు కోరుతున్నారు.

## జనవరి 18న జరిగే శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను జయప్రదం చేయండి

**-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు గాంధీ**



బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ డిసెంబర్ 28:

సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను జనవరి 18న ఖమ్మంలో పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు, ఈ సభను సిపిఐ శ్రేణులు పెద్ద ఎత్తున ఊరూ వాడ కదలి జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు గాంధీ పిలుపునిచ్చారు. మండలంలోని రాపల్లిలో శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను విజయవంతం చేయాలని కోరుతూ గ్రామ శాఖ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏనుగు గాంధీ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ డిసెంబర్ 26, 1925 సంవత్సరంలో ఉత్తరప్రదేశ్లోని కాన్పూర్లో ఆవిర్భవించిందని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ నిర్బంధంలోపుట్టి పెరిగిన పార్టీ అని, బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా భారతదేశంలో సంపూర్ణ స్వాతంత్రం రావాలని పిలుపునిచ్చినటువంటి ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అన్నారు. దేశవ్యాప్తంగా కష్టజీవులు, శ్రమజీవులు తరపున నిలబడినటువంటి పార్టీ అని తెలిపారు. వేలాదిమంది అమరుల త్యాగాలతో ఈ విజయాలు సాధ్యమయ్యాయన్నారు. ఈ వంద సంవత్సరాల ఉద్యమాలను, పోరాటాలను, విజయాలను ప్రజలకు వివరిస్తూ మరింత పట్టుదలతో సీపీఐ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. ఉత్సవాలలో రాష్ట్ర నాయకులతో పాటు, జాతీయ, ఇతర దేశ నాయకులు పాల్గొని ప్రసంగించున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, మండల కార్యవర్గ సభ్యులు పారుపల్లి నరసింహారావు, బ్రహ్మణపల్లి ఉపసర్పంచ్ ఏలూరి రమేష్, శాఖ కార్యదర్శి ఏనుగు రామకృష్ణ, గుడిద కృష్ణ, గుడిద నరసింహ, మడుపల్లి వెంకటేశ్వర్లు, చావా గోపాలకృష్ణ, వంగాల శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు,కట్టుబా ట్లు, వారి పాతకాలపు

- **వస్తువులను గిరిజన మ్యూజియంలో పొందుపరచి పివో ఐ టి డి ఏని అభినందించిన ఉపాధ్యాయులు & విద్యార్థులు.**





జనసముద్రం న్యూస్ డిసెంబర్ 27 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.

గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు నేటితరం విద్యార్థినీ విద్యార్థులకు ఆకర్షణీయంగా ఉండడంతో పాటు పాతకాలపు గిరిజనుల ఆచార వ్యవహారాలు తెలుసుకునే అవకాశం కలుగుతుందని భద్రాచలం దివ్య హైస్కూల్ ప్రిన్సిపాల్ కెవి రమణ, ఏ భారతి అన్నారు.

శనివారం నాడు భద్రాచలంఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను భద్రాచలం దివ్య హైస్కూల్ ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న బాల బాలికలు 170 మంది మరియు 08 మంది ఉపాధ్యాయి నీలు సందర్శించి

సందర్శించి మ్యూజియంలో పొందుపరిచిన గిరిజనుల అన్ని కళాఖండాలను క్లుప్తంగా తిలకించి చిన్నపిల్లలు సరదాగా మ్యూజియం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన క్రీడాస్థలంలో ఆటలు ఆడుకున్న అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు నేటితరం బాల బాలికలకు తెలిసే విధంగా కళాఖండాలు ఏర్పాటు చేయడంతో పాటు వాటి యొక్క చరిత్రను విద్యార్థులకు అర్థమయ్యే విధంగా తెలుగులో ముద్రించి ప్రదర్శించడం వలన విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగతమైందని, మ్యూజియంలో మాత్రం గిరిజనులకు సంబంధించిన స్పష్టమైన సమాచారం విద్యార్థులకు తెలిసే విధంగా మ్యూజియం నిర్వహకులు ప్రతి అంశం తెలియజేయడం చాలా బాగుందని అన్నారు. పాఠశాల, కళాశాలలకు మ్యూజియం సందర్శనకు ప్రత్యేక ప్యాకేజీ ద్వారా అవకాశం కల్పించి విద్యార్థిని, విద్యార్థులకు ఆటవీడుపుగా ఇటువంటి సందేశాలు ఉన్న గిరిజన కళాఖండాలు చూపెట్టడం వలన వారిలో మేధాశక్తి పెరిగి గిరిజన సంస్కృతి సాంప్రదాయాల గురించి పూర్తిస్థాయిలో తెలుసు కుంటారని అలాగే పాతతరం గిరిజనులు వాడే పనిముట్లు, ఆదివాసి గిరిజనుల సంస్కృతి భాష మరియు గిరిజనుల వేషధారణ కనుమరుగు కాకుండా కోయ భాషను పి ఓ రాహుల్ నేర్చుకొని భాష యొక్క అంతర్యాన్ని గిరిజనులు మరిచిపోకుండా అందరూ ఆచరించే విధంగా ఆయన చేస్తున్న కృషికి మా పాఠశాల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వారు తెలిపారు.

అలాగే మ్యూజియం ప్రాంగణంలో చిన్నారుల కోసం ఏర్పాటుచేసిన బోటింగ్ పాయింట్, సెల్ఫీ పాయింటు, పాతకాలపు ఇండ్లు చూడముచ్చటగా ఉన్నాయని, చిన్నపిల్లల కోసం ఏర్పాటుచేసిన క్రీడాస్థలం చాలా బాగుందని అన్నారు.

ఈకార్యక్రమంలో దివ్య హై స్కూల్ నిర్వాహకులు,

ఉపాధ్యా యులు విజయలక్ష్మి, భారతి, రహమాన్, కాసిం, నరేష్, విజయరామ్, మ్యూజియం నిర్వహకులు వీరాస్వామి, మాధవి, చలపతిరావు మరియు విద్యార్థినీ విద్యార్థులు, బాల బాలికలు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహొత్సవం లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి



జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

భువనగిరి పట్టణంలో బిఆర్ఎస్ నాయకులు,మాజీ కౌన్సిలర్ తాడెం రాజశేఖర్ గారి స్వగృహంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహొత్సవం లో పాల్గొన్న భువనగిరి మాజీ శాసనసభ్యులు %డ% బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ పైళ్ల శేఖర్ రెడ్డి మరియు పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేష్ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు జక్క రాఘవేందర్ రెడ్డి, ఆంబోతుల కిరణ్, మాయ దశరథ, తాళ్లూరు బిక్షపతి, మచ్చ నరసింహ స్వామి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రివర్యులు నూకల రామచంద్రారెడ్డి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 27

మహబూబాబాద్ పట్టణంలో 42.28 లక్షలతో ఏర్పాటు చేసిన దివంగత మాజీ మంత్రివర్యులు నూకల రామచంద్రారెడ్డి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పాల్గొన్న ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు, డాక్టర్ భూక్య మురళి నాయక్, పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామరెడ్డి, మాజీ ఎంపీ వినోద్ కుమార్, సీతారాం నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, బసవరాజు సారయ్య, ట్రై కార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఇన్చార్జి ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అనిల్ కుమార్, శ్రీ నూకల రామచంద్ర రెడ్డి కుటుంబ సభ్యులు, అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సుంకరి శిట్టయ్య కార్తిక దేహానికి ఘనంగా నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బూడిద విషయ



జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా

తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామ మాజీ సర్పంచ్, సీనియర్ నాయకులు సుంకరి శెట్టయ్య మరణించగ వారి పార్థివదేహానకీ నివాళులు అర్పించిన బూడిద బిక్షమయ్య గౌడ్ మాజీ ఎమ్మెల్యే పాల్గొన్న పార్టీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, బబ్బురి రవీందర్, సీతారాజు, రాజు మరియు యాదగిరిగుట్ట మండలంలోని మహబూబ్ పేట గ్రామంలో, మాజీ సర్పంచ్ ఆరే స్వరూప మల్లేష్ గౌడ్, సోదరుడు ఆరే ఎల్లయ్య గౌడ్, అకాల మరణం చెందాగా, వారి కుటుంబాన్ని ఓదార్చిన బూడిద బిక్షమయ్య గౌడ్ మాజీ ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో , మాజీ సర్పంచ్ బీరయ్య, తదితరులు పాల్గొన్నారు..

## రోటిగూడ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి నూతన కార్యవర్గం ఏర్పాటు



ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ డిసెంబర్ 27

జన్నారం మండలం లోనీ రోటిగూడ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఏర్పాటు చేసినట్లు వ్యవస్థాపకులు సేపూరి గోపాల్ తెలిపారు. ఈ కార్యవర్గంలో గౌరవ అధ్యక్షులుగా పులిశెట్టి నాగేష్, అధ్యక్షులుగా ఉప్పు తిరుపతి ఉపాధ్యక్షులుగా పులిశెట్టి లవన్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పాలాజీ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా జాలపెల్లి మల్లారెడ్డి, కోశాధికారిగా నిరటి మల్లేష్, అకౌంటెంట్‌గా ఉప్పు మల్లేశం, కార్యదర్శిగా ఉప్పు సురేష్ అధికార ప్రతినిధిగా జిల్లాపెల్లి మహేష్, మీడియా ప్రతినిధిగా శివనూరి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శులుగా ఉప్పు భూమరెడ్డి, ఓడ్డెటి రమేష్, సలహాదారులుగా ఉప్పు కిరణ్, ఉప్పు లక్ష్మీనారాయణలను నియమితులయ్యారు అని అన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ గల్ఫ్ కార్మికుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, సమాజ సేవలో ముందుండి పనిచేస్తామని తెలిపారు. అలాగే ప్రభుత్వం నుండి గల్ఫ్ బోర్డు ప్రక్రియ ప్రారంభించినప్పటికీ రాబోయే అసెంబ్లీ సమావేశాలలో గల్ఫ్ సంక్షేమానికి బడ్జెట్ కేటాయించి త్వరగా ఏర్పాటు చేసి గల్ఫ్ కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## బలరామునిగా భక్తులకు దర్శనం ఇచ్చిన భద్రాద్రి రాముడు.



జనసముద్రం న్యూస్ డిసెంబర్ 27 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.

వైకుంఠ ఏకాదశి, దశావతార మహొత్సవాల సందర్భంగా దివ్య క్షేత్రం భద్రాచలంలో శనివారం శ్రీ సీతారామచంద్ర స్వామి వారు బలరామావతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. వ్యవసాయదారులకు ప్రీతికరమైన బలరామ స్వామి వారిని దర్శించిన భక్తులు, రైతు సోదరులు జైశ్రీరామ జై జై రైతు బాంధవబలరామ అంటూ స్వామివారికి జేజేలు పలికారు. ఆదివారం స్వామివారు కృష్ణ పరమాత్మగా దర్శనం ఇస్తారు.

# మా గ్రామంలో బెల్ట్ షాపులు రద్దు చేయాలి



జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్..

చిలుకూరు గ్రామ ప్రజలు

మధిర మండలం చిలుకూరు గ్రామంలో బెల్ట్ షాపుల్లో వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ చిలుకూరు గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో స్థానిక ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించి ఎక్సైజ్ ఎస్సై సి జనార్దన్ రెడ్డి గారికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక మహిళలు మాట్లాడుతూ గ్రామంలో మద్యం విచ్చలవిడిగా అమ్మకాలు జరుగుతున్నాయని మద్యం బాటిళ్లపై స్టిక్కర్లు లేకుండా ఆంధ్రా నుండి మద్యం తీసుకువచ్చి చిలుకూరు గ్రామంలో అమ్ముతున్నారని ఈ మందు వల్ల గ్రామంలో ప్రతిరోజు అల్లర్లు జరుగుతున్నాయని ఈ అల్లలను అరికట్టాలంటే వెంటనే మద్యం అరికట్టాలని డిమాండ్ చేశారు. గ్రామంలో బెల్ట్ షాపులు పట్ల అనేక సందర్భాల్లో అధికారులకు పోలీసు వారికి ఎక్సైజ్ శాఖ వారికి విన్నవించినప్పటికీ ఎలాంటి ఫలితం లేదని కాబట్టి ఈరోజు మహిళలు పనులన్నీ వదులుకొని ఎక్సైజ్ కార్యాలయం ఎదుటకు వచ్చి ఆందోళన చేయాల్సి వచ్చిందని అన్నారు. ఈరోజునుండి బెల్ట్ షాపులను రద్దు చేయకపోతే రేపటి నుండి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మంద సైదులు సవరం వెంకటేశ్వర్లు నిడమానూరి సంగమేశ్వర రావు లగడపాటి వెంకయ్య వీరబాబు కృష్ణ శేషగిరి నిడమానురి సత్యం చాట్ల రమేష్ చాట్ల దాసు జానపాటి తిరుపతిరావు మల్ల వెంకట రామ మల్ల వెంకట్ రావమ్మ రేగమూడి రాణి నిడమానూరి రాజ్యలక్ష్మి రాజేశ్వరి రాయల లలితమ్మ పిక్కిలి వెంకట్ రావమ్మ కృష్ణ శిరీష తదితరులు పాల్గొన్నారు.

# మధిర మున్సిపాలిటీ చైర్మన్ గా అర్హుడు ఎవరు?




జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్..

తనకంటూ గుర్తింపు కలిగి సమస్యల పట్ల అవగాహన కలిగిన నాయకుడు ఎవరు గ్రామపంచాయతీ, నగర పంచాయతీ మరియు మున్సిపా టీగా రూపాంతరం చెందడంలో అధినేత ఆశీస్సులు పొందిన వ్యక్తి ఎవరు తెలగాణ ఉప ముఖ్య మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు గారి నాయకత్వంలో వారి ఆలోచనలను అమలు పరుస్తూ....మధిర మున్సిపాలిటీ అభివృద్ధి పథంలోనినడిపించగల సత్తా ఉన్న నాయకుడు ఎవరు కార్యాలయ అడ్మినిస్ట్రేషన్ పై పూర్తి పట్టు సమర్థత గల నాయకుడు ఎవరు పారదర్శకతో పాలన అందించగలిగిన నాయకుడు ఎవరు..30%/20%/10% కమిషన్ల జోలికి వెళ్ళని నాయకుడు ఎవరు..ఆర్యవైశ్య, బడుగు బలహీన వర్గాల, ముస్లిం మైనారిటీ వర్గాల, ఎస్సీ సామాజిక వర్గాల తో పాటుగా ఇతర వర్గాల(ఓసీ బీసీ) అభిమానం పొందిన నాయకుడు ఎవరు.టిడిపి ,కమ్యూనిస్టు పార్టీలతో సహా వ్యాపార వర్గాల మన్ననలు ఆశీస్సులు ఉన్న నాయకుడు ఎవరు గ్రూపులు వర్గాలకు అతీతంగా పనిచేసే నాయకుడు ఎవరుల్యాండ్, సాండ్ ,వైన్ మరియు మైన్ లాంటి అక్రమ వ్యాపారాల్లో వాటాలు లేని నాయకుడు ఎవరు. మధిర పట్టణంలో చలి కాలంలో రాజకీయ వేడి మొదలైంది...

# అక్రిడేషన్ జిఓ 252 ను వెంటనే రద్దు చేయాలి,

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేత,

### ఐక్య జర్నలిస్ట్ సంఘాల డిమాండ్,





జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 27:

మంచిర్యాల జిల్లా లో గల కలెక్టర్ కార్యాలయంలో జీవో నెంబర్ 252 కు వ్యతిరేకంగా ఐక్య జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐక్య జర్నలిస్ట్ సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 252 అసంపూర్తిగా ఉందని ప్రస్తుతం పనిచేసే వర్కింగ్ జర్నలిస్టులకు వ్యతిరేకంగా ఉందని, జర్నలిస్టులకు న్యాయం చేసే విధంగా ప్రభుత్వం కొత్త జీవో పాస్ చేయాలని, రెండు గుర్తింపు కార్డుల విధానం రద్దు చేయాలని, ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని, ప్రస్తుతం పని చేసే వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మహాదేవపురం తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణ పనులను పర్యవేక్షణ చేసిన జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ చుంచు రామకృష్ణ






జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణ పనులను పర్యవేక్షించడానికి జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ చుంచు రామకృష్ణ, మండల విద్యాశాఖాదికారి వై ప్రభాకర్ తో కలిసి శనివారం నాడు మహాదేవపురం ఉన్నత పాఠశాలకు జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీలతో సమావేశం నిర్వహించి పాఠశాల అభివృద్ధి పనుల్లో అందరూ భాగస్వామ్యం కావాలని కోరారు.

ప్రాథమిక పాఠశాలలో ఈసీఆర్ అమలు తనిఖీ జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో అమలవుతున్న ఈసీఆర్ ( ఎవ్రీ చైల్డ్ రీడ్ ) ప్రోగ్రామ్ మహదేవపురం ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న తీరు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. ఈ విద్యా సంవత్సరం చివరి వరకు ఈ సి ఆర్ ప్రోగ్రాం ఏప్రిల్ వరకు కొనసాగేలా చూడాలని ఉపాధ్యాయులను కోరారు.

టీవీఎం ప్రాంగణంలోని భవిత పాఠశాల పరిశీలన

మధిర పట్టణంలోని టీవీఎం ఉన్నత పాఠశాల ఆవరణలో నడుస్తున్న భవిత పాఠశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

# టెట్ పరీక్ష కేంద్రం అందేనా..?

### జమ్మికుంట టెట్ అభ్యర్థికి భద్రాద్రి జిల్లా అలాట్ కావడంతో తీవ్ర అసంతృప్తి


TELANGANA TEACHER ELIGIBILITY TEST (TGTET-JANUARY-2026)
Department of School Education, Telangana, Hyderabad.

Hall Ticket



జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 27 డిసెంబర్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏడాదికి రెండుసార్లు నిర్వహించే టెట్ పరీక్షకు భారీ స్థాయిలో నిరుద్యోగ యువత తో పాటు ఇన్ సర్వీస్ టీచర్లు మొత్తం రెండు లక్షల మంది హాజరవుతున్నారు.

జనవరి 3 నుండి విడుతలవారీగా 16వ తేదీ వరకు ఈ టెట్ పరీక్షలు ప్రభుత్వం నిర్వహించనుంది.

వివరాల్లోకి వెళితే జమ్మికుంట టెట్ అభ్యర్థికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరీక్ష కేంద్రం అలాట్ కావడంతో బెంబేలెత్తుతున్నాడు.డీఎడ్, బిఎడ్ పూర్తి చేసుకున్న నిరుద్యోగులు టెట్ పరీక్ష ఉత్తీర్ణత అయితేనే టీచర్ పోస్టు కు అర్హులని ప్రకటించడంతో తీవ్రస్థాయిలో పోటీ నెలకొంది.నిరుద్యోగ యువతకు టెట్ పరీక్ష కేంద్రాలు దూరం కావడంతో తీవ్ర అనాసక్తి కనబరుస్తున్నారు.ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ మినయించాలని కోర్టులో రిట్ పిటిషన్ ల విచారణ కొనసాగుతుంది. అయినప్పటికినీ ఇన్ సర్వీస్ టీచర్లు అర్హత సాధించడం కొరకు పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ అర్హత పరీక్ష మినయింపు ఇవ్వాలని ఉపాధ్యాయ సంఘాలు కేంద్రానికి మొరపెట్టుకున్నప్పటికీని ఆశలు అడియాసలు అవుతున్నాయనే గందరగోళంలో టెట్ పరీక్షకు హాజరవుతున్నారు.

# ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జననివాసాల మధ్య మట్టి క్వారీ ఏర్పాటు..!



జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి //గద్దల కళ్యాణ్...

మట్టి లారీలను అడ్డుకున్న రొంపిమల్ల కాలనీవాసులు..

మండల పరిధిలోని రొంపిమళ్ళ గ్రామంలో కొన్ని రోజుల నుండి గ్రామవాసులు నివసించే ఇల్లులు మధ్యలో 50 అడుగుల లోతులో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా క్వారీ చేస్తున్నారు , పెద్దపెద్ద గుంతలో పెడుతున్నారనీ గ్రామస్తులు ఆరోపిస్తూ ఈరోజు మట్టి లారీలను అడ్డుకోవడం జరిగింది. మట్టి క్వారీ వల్ల దీనివల్ల గ్రామస్తులకు భవిష్యత్తులో నష్టం జరుగుతుంది . పశువులు తెలియక ఆ గుంతలో పడి మరణించే అవకాశం ఉంది, చిన్నపిల్లలు తెలియక ఆడుకోవడానికి వెళ్లి ఆ గొంతులో పడి మరణించే అవకాశం ఉంది, ఎస్సీ కాలనీ ప్రజల ఇల్లులు కూలిపోయే అవకాశం ఉంది. దీని కారణంగా రొంపిమళ్ళ %వాజ% కాలనీలో రహదారి మీద ధర్నా నిర్వహిస్తున్నారు. సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# మెప్మా మరియు పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు



జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర డిసెంబర్ 27,

ఎర్రుపాలెం మండలం మరియు మధిర మార్కెట్ యార్డ్ పరిధిలో మెప్మా మరియు పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలను ఈరోజు సాయంత్రం పరిశీలించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు

అనంతరం ఆయన అక్కడ ఉన్న రైతులతో మాట్లాడారు రైతులు ఆయా కొనుగోళ్ళ కేంద్రాలలో కాటాలు,ఎగుమతులు విషయం లో కొద్దిగా జాప్యం జరుగుతుందని తెలిపారు వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి ఇబ్బంది లేకుండా చూస్తామని చెప్పారు.

# ఇందిరానగర్ గ్రామ సర్పంచ్ అంబాల రాజ్ కుమార్ కు పితృవియోగం

### పరామర్శించిన ములకనూరు సుధాకర్ నర్సింగ్ హోమ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తంగేడ మహేందర్,




ఎల్కతుర్తి డిసెంబర్ 27 (జనసముద్రం)

డాక్టర్ తిప్పాని సుధాకర్ బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గొల్లె మహేందర్ హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తంగేడ మహేందర్,బి.ఆర్.ఎస్ మండల నాయకులు జూపాక జడ్సన్ ఇంద్ర నగర్ గ్రామ నాయకులు సందెల నరేష్ కడారి సందీప్ దాసరపు రాజమౌళి,సాతూరి ఐలయ్య,అంబాల.జయంత్ కుమార్, వెంకటేష్. తదితరులు పాల్గొన్నారు.

# దేవాదాయ, విద్యుత్‌శాఖల మధ్య బకాయిల వివాదం

విజయవాడ: దేవాదాయ, విద్యుత్‌శాఖల మధ్య బకాయిల వివాదం విజయవాడ దుర్గమ్మ ఆలయానికి కొన్ని గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేతకు దారి తీసింది. సంబంధిత మంత్రుల చొరవతో సరఫరా పునరుద్ధరించారు. విద్యుత్ బిల్లుల బకాయిలు రూ. 3.08కోట్లు చెల్లించలేదంటూ %ఇూాజూణజూ% అధికారులు శనివారం ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేశారు.

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం విజయవాడ ఇంద్రకీలాద్రికి విద్యుత్తు అధికారులు సరఫరా నిలిపివేయడాన్ని మంత్రులు తీవ్రంగా పరిగణించారు. దీనిపై వెంటనే స్పందించిన దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి.. విద్యుత్‌శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో ఫోన్‌లో మాట్లాడారు. సోమవారం తమశాఖ ఉన్నతాధికారులతో చర్చించి కొంత మొత్తం చెల్లించాలని దుర్గగుడి అధికారులు నిర్ణయించారు. ఇదే సమయంలో సోలార్ ప్లాంట్ నుంచి ఉత్పత్తి చేసి గ్రిడ్‌కు అనుసంధానిస్తున్న విద్యుత్తు యూనిట్ల లెక్కలు కూడా తేల్చాలని దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం అధికారులు గట్టిగా పట్టుబట్టనున్నారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం వరకు భక్తులకు, సేవలకు, దర్శన సమయంలో లిఫ్టులు, అమ్మవారి అంతరాలయంలో ఎక్కడా సరఫరా నిలిచిపోకుండా జనరేటర్‌ను వినియోగించారు.

# ఘోర రోడ్డు ప్రమాదం.. భార్యాభర్తలు దుర్మరణం

మెట్‌పల్లి: జగిత్యాల జిల్లా మెట్‌పల్లి–కోరుట్ల జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పెద్ద గుండు ప్రాంతంలో కారు, లారీ ఢీకొన్న ఘటనలో భార్యాభర్తలు మృతిచెందగా, వారి కుమార్తె తీవ్రంగా గాయపడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలం మంథని గ్రామానికి చెందిన కోటగిరి మోహన్, అతని భార్య లావణ్య, కుమార్తె కీర్తితో కలిసి జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనానికి కారులో వెళ్లారు. దర్శనానంతరం తిరిగి వెళ్తుండగా.. పెద్దగుండు ప్రాంతంలో వీరు ప్రయాణిస్తున్న కారు, లారీ పరస్పరం ఢీ కొన్నాయి. ఈ ఘటనలో భార్యాభర్తలు మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు తీవ్రంగా గాయపడిన కీర్తిని చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

### టిప్పర్‌ను ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు

మరోవైపు సంగారెడ్డి జిల్లాలో ఆర్టీసీ బస్సుకు ఘోర ప్రమాదం తప్పింది. కంది వద్ద జాతీయరహదారిపై ఆగి ఉన్న టిప్పర్‌ను ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. ఈ ఘటనలో 22 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. మెదక్ నుంచి పటాన్‌చెరుకు ఆర్టీసీ బస్సు వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రమాద సమయంలో బస్సులో 60 మంది ఉన్నట్లు తెలుస్తోంది. ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.

# బాధితులకు నిత్యావసర సరుకులు, 5వేలు ఆర్థిక సహాయం అందజేసిన వజ్రం నాయక్



**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, డిసెంబర్ 27**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని మర్సపెంట గ్రామ పరిధిలో చెల్లూరు దుర్గ, భర్త ముసలయ్య ల ఇల్లు ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం లో కాలిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న మాచర్ల టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులు వజ్రం నాయక్ ఐదువేల రూపాయలు నగదు, 50 కేజీల బియ్యం, చింతపండు, ఉల్లిపాయలు, పంచదార, బట్టలను తహసిల్దారు , రెవెన్యూ సిబ్బంది. సమక్షంలో వజ్రం నాయక్ బాధితులకు అందజేయడం జరిగింది.

# అభివృద్ధి పథమే కూటమి ప్రభుత్వ నినాదం..! ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి






**జనసముద్రంన్యూస్, మాచర్ల మండలం, డిసెంబర్ 27**

అభివృద్ధి పథమే కూటమి ప్రభుత్వ నినాదం అని పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు.
మండల పరిధిలోని నాగులవరం, కొప్పునూరు గ్రామాల్లో శనివారం ఆయన పర్యటించి, 8 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన మినీ గోకులాల షెడ్లను ప్రారంభించారు. అలాగే రెండు గ్రామాల్లో 5 లక్షల రూ.ల చొప్పున 10 లక్షల రూ.ల విలువ చేసే నూతన సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..
పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం గ్రామాల్లోని మౌలిక సదుపాయాల మెరుగుకు పాటుపడుతుందన్నారు. రాష్ట్రసర్వతో ముఖాభి వృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారనన్నారు.
ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి ప్రజాదర్బార్ లో తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, డిసెంబర్ 27:**

ప్రజలకుఏ సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని, ప్రజాసమస్యలను తక్షణమే అధికారులు పరిష్కరించాలని, ప్రత్యేక దృష్టి సారించాలని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేసారు.
శనివారం మండల కేంద్రమైన ఒంటిమిట్ట పార్టీ కార్యాలయం నందు చమర్తి ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను ఆయన స్వీకరించారు.
అదేవిధంగా ప్రజాదర్బార్ లో అధికంగా వచ్చిన వాటిలో భూ ఆక్రమణలు,భూమి ఆన్లైన్ సమస్యలు,నూతన పెన్షన్,నూతన ఇండ్ల నిర్మాణం కొరకు అర్జీలు ప్రధానంగా ఉన్నాయి.
ఈ సందర్భంగా చమర్తి జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు.ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.
ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి,జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఆలూరు వెంకటసుబ్బయ్య,సీనియర్ నాయకులు ఎస్.వి రమణ,బొడ్డే వెంకటరమణ,ఎంపీటీసీ సుంకేసుల భాష,మండల క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మలగుంట ఈశ్వరయ్య,మామిళ్ళ రామ కృష్ణయ్య,కోనరాచపల్లె బాష, నామాల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# హైవే నిర్వాసితులకు న్యాయం చేయాలని చమర్తిజగన్ మోహన్ రాజు వినతి



**ఒంటిమిట్ట ,జన సముద్రం న్యూస్ ,డిసెంబర్27:**

ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ ఆఫీస్ లో శనివారంనిర్వహించిన ప్రజాదర్బార్ లో రాజంపేట టీడీపీ ఇంచార్జ్ చమర్తి.జగన్ మోహన్ రాజు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో నర వకాటిపల్లి గ్రామ ప్రజలు,మహిళలు పాల్గొన్నారు వారు కడప - రేణిగుంట హైవె రోడ్ కొలతల్లో ఇల్లు, పునాదులు, ఇంటిస్థలాలు కోల్పోతున్నా నిర్వాసితులకునష్ట పరిహారం ఇంత వరకు ఇవ్వలేదని,వేరేచోట స్థలం ఇవ్వలేదని మాకు న్యాయం చేయాలని వినతిపత్రం ఇచ్చారు.గత 2 సంవత్సరాల నుండి కలెక్టర్ కు, ఆర్.డి.ఒ. కు వినతిపత్రం ఇస్తున్న, మాకు నష్ట పరిహారం కానీ, ఇంటి స్థలం కానీ ఇవ్వ లేదని తమరైనా మాకు న్యాయం చేయాలని కోరారు.మండల టీడీపీ మైనార్టీ అధ్యక్షుడు ఎస్. గఫార్ రహిమాన్, మాజీ ఎంపీటీసీ వి. నరసింహ, గ్రామ కోఆర్డినేటర్ యం. రవిశంకర్, కార్యదర్శి బి. గోవిందు, రాజా యాదవ్ కలసి నరవకాటిపల్లి నుండి కల్యాణ వేదిక వరకు ప్రధాన రహదారి పడాయిపోయిందని కొత్త రోడ్డు మంజూరు చేయించాలని కోరారు

# మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చి మహిళ మృతి చెందిన ఘటన విచారకరం ౹ ఆవేదన వ్యక్తం చేసిన మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిసార్ అహ్మద్





**జనసముద్రం న్యూస్, మదనపల్లి, డిసెంబర్ 27:-**

మదనపల్లె జిల్లా ఆసుపత్రిలో చికిత్సకు వచ్చిన మహిళ వైద్యం అందక వరండాలో పడుకుని ప్రాణాలు విడిచిన ఘటన మానవీయతకు మాయని మచ్చగా
మిగిలిపోతుందని వైసిపి సమన్వయకర్త నిసార్ అహ్మద్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం సాయంత్రం అవెన్యూ రోడ్డు లోని వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నిసార్ అహ్మద్ విలేఖరులతో మాట్లాడుతూతంబళ్లపల్లె నియోజకవర్గం బలకవారిపల్లికి చెందిన మల్లమ్మ శుక్రవారం ఆసుపత్రికి వచ్చి చికిత్స కోసం రావడం జరిగింది. ఆసుపత్రి సిబ్బంది చికిత్స అందించక నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఆసుపత్రి వరండాలో నిరీక్షిస్తూ ప్రాణాలు విడిచినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఇలా వుంటే పిపిపి విధానం వస్తే ఎలా వుంటుందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు.

# ఆమె చావుకు కారణం ఎవరూ..? ఈ పాపం ఎవరిది..?

**- మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లోనికి అనుమతికపోవడం తో లోకేష్, చంద్రబాబు బ్యానర్ వద్దనే పడుకొని ఎముకలు కొరికే చలితో ప్రాణాలు విడిచిన రోగి**

**- జిల్లా ఆసుపత్రి పై గత కొంత కాలంగా విమర్శలు వస్తున్నా పట్టించుకోని ఉన్నత అధికారుకు.**





**జనసముద్రం న్యూస్, మదనపల్లి, డిసెంబర్ 27:-**

మదనపల్లి జిల్లా ఆసుపత్రిలో హృదయ విదారక ఘటన జరిగింది. చికిత్సకు వచ్చి ఆస్పత్రిలో ఆరు బయటనే పడుకున్న మహిళ చలిలో తన ప్రాణం పోగొట్టు కుంది. శనివారం జిల్లా ఆస్పత్రిలో వెలుగు చూసిన ఈ విషాదకర ఘటనకు కారకు లెవరు
ఈ పాపం ఎవరిది తంబళ్లపల్లి మండలం, బలక వారిపల్లికి చెందిన రాగిణి వెంకటప్ప భార్య మల్లమ్మ ఆరోగ్యం బాగలేక శుక్రవారం ఆస్పత్రికి చికిత్సకు వచ్చింది. తాత్కాలిక వైద్యం పొందినట్లు చేతికి క్యాన్ల కలిగి ఉంది. ఆస్పత్రి ఆరు బయట స్లాబు కింద పడుకొనిరాత్రంతా చలికి తట్టుకోలేక చనిపోయింది. శనివారం ఉదయం ఆస్పత్రి సిబ్బంది చనిపోయిన మహిళను గుర్తించారు. వెంటనే అత్యవసర విభాగంలోనికి తీసుకువచ్చి డాక్టర్లు పరీక్షించగా చనిపోయిందని నిర్ధారించారు. అనంతరం కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఇంత దారుణ ఘటన జరిగడానికి ఆసుపత్రి ఉన్నతాధికారులు, కొందరి ఉద్యోగులే కారణమని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వాసుపత్రి తమ సొంత జాగిర్ల భావించి కొందరు రోగులను ఆసుపత్రి లోపల పడుకోవడానికి అనుమతించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. దానికి తోడు రాత్రంతా చలిలో ఆరు బయట పడుకోవడం వల్ల ఆమె ప్రాణాలు పోగొట్టుకుందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ప్రభుత్వాసుపత్రిలో కొందరి సిబ్బంది ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్న తీరుపై ఆసుపత్రి సూపరింటెంట్, ఆర్ ఎమ్.ఓ ల దృష్టికి తీసుకెళ్లి రోగుల పట్ల కనికరం లేకుండా కఠినంగా వ్యవహరించడమే మల్లమ్మ మృతికి కారణమని ఆరోపిస్తున్నారు.
పాకెట్లో పైసా లేని పేదోళ్ల ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే వారినిసిబ్బంది పిచ్చోళ్ల ను చూసినట్లు చూస్తున్నారు. ఎంతో కొంత వైద్యం ఇవ్వచ్చు. లేకుంటే రెండు మందుబిళ్ళలు ఇచ్చి తగ్గిపోతుంది పో అంటే ఆ రోగులు కాస్త ఊరట చెందుతారు. అయితే మదనపల్లె జిల్లా ప్రభుత్వం ఆస్పత్రి ఇందుకు భిన్నంగా ఉంది. కొందరు సిబ్బంది ఆస్పత్రి తన సొంతం లా ప్రవర్తిస్తున్నారు.
ఒంటరిగా ఆస్పత్రికి వస్తే తోడు లేకుంటే అడ్మిట్ చేసుకోమని వెనక్కి పంపేస్తున్న సంఘటనలు జిల్లా ఆస్పత్రిలో జరుగురున్నాయి. ఆ కారణం చేతనే తంబళ్లపల్లె నుంచి మదనపల్లి జిల్లా ఆస్పత్రిలో వైద్యం పొందడానికి శుక్రవారం వచ్చిన మల్లమ్మ చనిపోయి ఉంటుందని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.
ఆస్పత్రిలో అడ్మిట్ చేసుకొని కారణంగా ఆరుబయట చలిలో పడుకుని అన్యాయంగా తన ప్రాణాలనుపోగొట్టుకుందనిఅభిప్రాయపడుతున్నారు. ఉన్నతాధికారుల పట్టింపు లేని తనమే రోగులపాలిట శాపంగా మారిందని పలువురు అధికారుల తీరిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# శ్రీ సత్యసాయి హైస్కూల్ ఆవరణలో జరిగిన మొక్కలు నాటే కార్యక్రమం





**జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 27**

ఎన్విరాన్మెంటల్ డే సందర్భముగా మాచర్ల శ్రీ సత్యసాయి హైస్కూల్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది.
ఈకార్యక్రమంలోజడ్జి శ్రీనివాస్ కళ్యాణ్ పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాచర్ల ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. శ్రీనివాస్ కళ్యాణ్ ప్రసంగిస్తూ.. ప్రతి ఒక్క విద్యార్థి ,విద్యార్థి దశ నుంచే తమ ఇంటితోపాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని, పర్యావరణాన్ని కాపాడి మంచి ఎన్విరాన్మెంటల్ ను భావితరాల వారికి అందించాలని మాచర్ల జూనియర్ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి ఎస్ .శ్రీనివాస్ కళ్యాణ్ అన్నారు. మాచర్ల మండల న్యాయ సేవా కమిటీ వారి ఆధ్వర్యంలో 27.12.2025 శనివారం ఉదయం 10 గంటలకు శ్రీ సత్యసాయి హైస్కూల్ మాచర్ల లో ఎన్విరాన్ మెంటల్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పూజ్యులు,పెద్దలు మాచర్ల ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శ్రీనివాస్ కళ్యాణ్ హాజరై ముందుగా స్కూల్ డైరెక్టర్స్ ఎన్.అనిల్ కుమార్, జక్క శ్రీనివాస్ రావు,ప్రిన్సిపాల్రమాదేవి,ఏజీపీగంగులశ్రీనివాసరావు ,ఎక్స్ ఏజిపి జి .వి , మండల న్యాయ సేవా కమిటీ సభ్యులు మరియు శ్రీరామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి తో కలిసి మొక్కలు నాటారు.అనంతరం ఆ పాఠశాలలో జరిగినటువంటి కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి జడ్జి మాట్లాడుతూ.. మనము మనశరీరాన్ని ఎంత శుభ్రంగాఉంచుకుంటున్నామోఅలాగేమన పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకొని ,మొక్కలను నాటి వాటిని సంరక్షించి ఒక మంచి వాతావరణాన్ని బావితరాల వారికి అందించాలని పిలుపునిచ్చారు.
చెట్లు మనకి మంచి ఆక్సిజన్ ను అందించి మనము వదిలే కార్బన్డయాక్సైడ్ ను ఆ చెట్లు పీల్చుకొని మనకు ప్రాణ వాయువు అయిన ఆక్సిజన్ ను అందిస్తు మనకు ఎంతో మేలు చేస్తున్నాయని కాబట్టి అలాంటి చెట్లను మనం ఎప్పుడు కూడా నరికి వేయకుండా వాటిని కాపాడి మరలా కొత్త మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.
అంతేకాకుండా మొక్కలతోపాటు మనం ప్రకృతిని ప్రేమించాలని, ప్రకృతితో మమైకం కావాలని , పక్షులు,జంతువులతో కూడా మనం మంచి వాతావరణాన్నిఅలవర్చుకొనిఒకచక్కటివాతావరణాన్ని సమాజంలో ఏర్పరచాలని పిలుపునిచ్చారు.
సత్య సాయి స్కూల్ డైరెక్టర్స్ ఎం.అనిల్ కుమార్,జక్కా శ్రీనివాసరావు, ఏజిపి గంగుల శ్రీనివాసరావు, ఎక్స్ ఎ జి పి జి.వి, మాచర్ల మండల న్యాయ సేవా కమిటీ సభ్యులు మరియు శ్రీరామకృష్ణ సేవాసమితిఅధ్యక్షులుమెట్టుగోవిందరెడ్డిమాట్లాడుతూ. పచ్చని చెట్లు, పచ్చని పంట పొలాలు,గలగల పారే సెలయేర్లు ఇవి మనకి ఒక ప్రకృతి ఇచ్చిన సంపద అని, ఇలాంటి సంపాదను మనం భావి తరాల వారికి అందించాలని, ప్రకృతి తల్లి వంటిదని, మన తల్లిని మనం ఎలా సంరక్షించుకుంటున్నా మో అలాగేఈ ప్రకృతిని కూడా సంరక్షించుకొని భావితరాల వారికి అందించాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి హైస్కూల్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# బసాపురంలో వెల్లువిరిసిన మతసామరస్యం

**-హిందూ ముస్లిం సోదరుల ఐక్యతకు బసాపురం గ్రామం ప్రతిరూపం.**
**-ముస్లిం వ్యక్తి ఆధ్వర్యంలో హిందూ అయ్యప్ప స్వాములకు అన్న సంతర్పణ.**
**-వేరే చోటు హిందూ, ముస్లిం అంటూ ఘర్షణలు జరిగితే.**
**-ఇక్కడ హిందూ ముస్లిం భాయి భాయిని సోదర ఐక్యబావన చాటిన వైనం.**
**-అన్నదాతను అభినందించిన అయ్యప్ప స్వాములు.**




**కుందుర్పి, డిసెంబర్ 27 జనసముద్రం న్యూస్ :.**

మండల పరిధిలోని బసాపురం గ్రామంలో మతసామరస్యం వెల్లు విరిసింది అనడంలో సందేహం లేదు. శుక్రవారం మండల పరిధిలోని బసాపురం గ్రామంలో మతసామరస్యానికి ప్రత్యేకగా ఒకసంఘటన చోటు చేసుకుంది.ఇదే మండలంలోని అల్లాపురం గ్రామానికి చెందిన వ్యక్తి బసాపురం గ్రామంలో పేర్ల దేవుడు ముల్లా దాదా పీర్ టిఫిన్ సెంటరును నేడు ప్రారంభం చేశాడు.
ఈ సందర్భంగా తన గ్రామంలోని అయ్యప్ప మాల ధారణ ధరించిన భక్తులకు ముందుగా అన్నదానం చేయాలని దృడసంకల్పంతో దాదాపు 30 మందికి పైగా అయ్యప్ప స్వామి వారికి అన్నదానం చేసి ఇతరులకు ఆదర్శంగా నిలిచి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. దేశంలో రాష్ట్రాలలో వాళ్ల మతాల మధ్య ఘర్షణలు అక్కడక్కడ చోటు చేసుకుంటున్న విషయం తెలిసిందే .అయితే ఇక్కడ విశేషమేమంటే దేశమంతా హిందూ ముస్లిం అని కొట్టుకుంటుంటే పచ్చని పల్లెల్లో అలాంటివి ఏమీ లేకుండా హిందూ - ముస్లిం అందరూ భాయి భాయి లాగా వీరి మధ్యన ఎలాంటి విభేదాలు లేకుండా సోదర భావంతో ఐకమత్యంగా కలిసి మెలిసి ఉండేలా పల్లెలో ప్రతిరూపంగా ఉంటున్నామని తెలిపే సంఘటన ఇది అని ఉదహరించారు. అక్కడ ఉన్న అయ్యప్ప భక్తులంతా ఈ హోటల్లో భోజనం చేసిన తర్వాత దాదా పేరుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి వెళ్లారు.
ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు మాట్లాడుతూ. ముస్లిం కులానికి చెందిన వ్యక్తి దాదా పీర్ పెద్ద మనసుతో హిందువుల అయ్యప్ప స్వామి మాలాధారంలో భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం చేపట్టడం హర్షించదగ్గ విషయం అన్నారు. ముల్లా దాదా పీర్ సేవలను వారి అభినందించి, అన్ని దానాల్లోకెల్లా అన్నదానం చాలా మహ గొప్పదని దాదా పీరు సేవను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తాదులు పాల్గొన్నారు.

# ప్రతి శనివారం దాతల సహాయంతో మహా అన్న ప్రసాద కార్యక్రమం శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో



**జనసముద్రంన్యూస్, కారంపూడి, డిసెంబర్ 27**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీ వాసవి సేవా అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో ఈ వారం దాతలుగా కీర్తిశేషులు ఏనుగులు అంజయ్య జ్ఞాపకార్థం 150 మందికి సహకరించిన వారు ధర్మపత్ని ఏనుగుల నాగలక్ష్మి కుమార్తెలు యశస్విని లక్ష్మీ ప్రియ, రేణుక లక్ష్మీ అభిలాష కుమారుడు నిఖిల్ అభినవ్, మరో 150 మందికి కీర్తిశేషులు ఆతుకూరి చిన్న వెంకటేశ్వర్లు ధర్మపత్ని సక్కుబాయి జ్ఞాపకార్థం పేట సన్నిగండ్ల, కీర్తిశేషులు చిన్ని సత్యనారాయణ ధర్మపత్ని కుసుమాంబ కీర్తిశేషులు చిన్ని కాశి విశ్వనాథం జ్ఞాపకార్థం
ఈ ముగ్గురు దాతల సహాయంతో 300 మందికి అన్న ప్రసాద భోజనాలకి సహకారం అందించారు. ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, అన్న ప్రసాద మహిళ కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, కోట వరలక్ష్మి, సూరే ధనలక్ష్మి, మండవ మల్లేశ్వరి, చింతల శారద, సముద్రాల పద్మ, గ్రంధి సామ్రాజ్యం, ఊటుకూరి వెంకాయమ్మ,గుండా మహేశ్వరి, ఊటుకూరి వాణి, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం అంటేనే మద్దిపాటి.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 27 ద్వారకాతిరుమల.**

లివర్ మార్పిడి కి రూ.8 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్ఓసి అందజేసిన గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు. ద్వారకాతిరుమల మండలం గుణంపల్లి గ్రామానికి చెందిన బసిరెడ్డి శ్రీనివాసరెడ్డికి తీవ్రమైన లివర్ వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్ స్టార్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. లివర్ మార్పిడి చేయాలని అందుకుగాను రూ 8 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందన్నారు. ఆర్థిక స్తోమత లేదని వారి కుటుంబ సభ్యులు రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ లంక సత్యనారాయణ ద్వారా ఎమ్మెల్యే ని కలిశారు. ఆయన వెంటనే స్పందించి ఒక్కరోజులోనే వైద్యానికి అవసరమైన 8 లక్షల రూపాయలు ఎల్ ఓ సి నీ ముఖ్యమంత్రి సహాయ నిధి కార్యాలయం నుంచి మంజూరి చేయించి వారి కుమారుడికి అందజేశారు. సహాయం అందించిన ఎమ్మెల్యే కి లంకా సత్యనారాయణకి వారి కుటుంబం సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# భక్తులతో కిటకిటలాడిన శ్రీవారి క్షేత్రం.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 27 ద్వారకాతిరుమల.**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో గోవిందనామాలతో శ్రీవారి క్షేత్ర ఆలయ ప్రాంగణం శనివారం మార్మోగింది. ఆలయానికి తెల్లవారుజాము నుంచే భక్తులు రాకతో భక్తుల రద్దీ పెరిగింది. వేలాదిమంది భక్తులు ఆలయానికి తరలివచ్చారు.

దాంతో క్షేత్ర పరిసరాలు భక్తులతో సందడిగా మారింది. ఆలయ తూర్పు రాజగోపురం ప్రాంతం ,అవినేటి మండపం, వైకుంఠ క్యూ కాంప్లెక్స్, దర్శనం క్యూ లైన్లు, ప్రసాదం టికెట్లు కౌంటర్లు, కళ్యాణకట్ట, ఉచిత ప్రసాద వితరణ క్యూలైన్లు,నిత్య అన్నదానం భక్తులతో పోటెత్తాయి. వృద్ధులు, దివ్యాంగులను ప్రత్యేక క్యూలో దర్శనానికి అనుమతించారు.శ్రీవారి నిత్య కళ్యాణం లో 100 జంటలు పాల్గొన్నారు. భక్తులు గోవిందా నామస్మరణలతో ఆలయ పరిసరాలు శోభను సంతరించుకున్నాయి. ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎన్ వి సత్యనారాయణ మూర్తి అన్ని విభాగాల్లో పర్యవేక్షిస్తూ భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇంజనీరింగ్ అధికారులు భక్తులకి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేశారు.



# నేడు సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ లో పాల్గొననున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జనసముద్రం న్యూస్ ,డిసెంబర్ 27**

నేడు అనగా ఆదివారం ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్దుర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరగనున్న "ముఖ్యమంత్రి సహాయ నిధి" చెక్కుల పంపిణి కార్యక్రమంలో పాల్గొంటారు. కావున లబ్ధిదారులు తప్పనిసరిగా ఉదయం 9 గంటలకే వెల్దుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉండగలరని శాసనసభ్యుల వారి కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది.

# ఆర్ పి యల్ క్రికెట్ లీగ్ ను ప్రారంభించిన టిడిపి యువ నాయకుడు డా: మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి





**రాయచోటి,జనసముద్రం న్యూస్ డిసెంబర్ 27**

రాయచోటి పట్టణంలోని గవర్నమెంట్ కాలేజీ గ్రౌండ్ నందు మడితాటి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే రాయచోటి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి.

ఈటోర్నమెంట్‌నందు పాల్గొని క్రీడాకారులకు జట్ల యజమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కోడి శీనా, ఏపీఐఐసీ డైరెక్టర్ కొండా భాస్కర్ రెడ్డి,అర్చన విద్యాసంస్థల చైర్మన్ మదనమోహన్ రెడ్డి, పోల్ రెడ్డి సుబ్బారెడ్డి,రంజిత్ రాయల్,సురేష్‌రెడ్డీ మైనార్టీనాయకులు మొయినుద్దీన్, ఖాదర్ వలీ మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం



**అర్ధవీడు, డిసెంబర్ 27 (జనసముద్రం న్యూస్)**

అర్ధవీడు మండల కేంద్రంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్ధవీడు ఎస్ఐ శివ నాంచారయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, కార్ డ్రైవర్లు సీట్‌బెల్ట్ వినియోగించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని స్పష్టంగా తెలిపారు.

అతివేగం, నిర్లక్ష్యం వల్లనే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉంటే ప్రమాదాలను చాలా వరకు తగ్గించవచ్చని ఎస్ఐ పేర్కొన్నారు. విద్యార్థులు, యువత ట్రాఫిక్ నియమాలను గౌరవిస్తూ బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, విద్యార్థులు పాల్గొని అవగాహన పెంచుకున్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం.. ముగ్గురు యువకులు మృతి





**జనసముద్రం న్యూస్ ,డిసెంబర్ 27**
**ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల.**

భీమడోలు మండలం సూరప్పగూడెం జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున జరిగిన బైక్ ప్రమాదంలో ముగ్గురు యువకులు మ ృతి చెందారు. మృతులు ద్వారకాతిరుమల ప్రాంతానికి చెందిన రఫీ, బన్నీ,తిమ్మాపురంగ్రామానికిచెందినచరణ్‌గాగుర్తించారు.

ఈ ఘటనతో ద్వారకాతిరుమలలో విషాద ఛాయలు అలుముకున్నాయి.సమాచారం అందుకున్న సిఐ యుజె .విల్సన్, ఎస్సై. మదీనా భాషా ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.

ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రేపు ద్వారకాద్రి గిరి ప్రదక్షణ.
# గోవింద స్వాములు, భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు.







**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**డిసెంబర్ 27 ద్వారకా తిరుమల.**

శేషచలం కొండపై స్వయంభుగా దర్శనమిచ్చి కలియుగ ప్రత్యక్ష దైవంగా భక్తుల మనసుల్లో కొలువుదీరిన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి క్షేత్రంలో సోమవారం గిరిప్రదక్షిణ జరగనుంది. శేషాచల కొండ చుట్టూ 5 కి.మీ. మేర భక్తులు,గోవిందస్వాములుగిరిప్రదక్షిణచేయనున్నారు. మధ్యాహ్నం 2:30 చిన వెంకన్న పాదాల వద్ద గిరిప్రదక్షిణ ప్రారంభంకానుంది. ఈ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సోమవారం 7:00 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు స్వామివారి నిజరూప దర్శనం ఉంటుంది. మంగళవారం ముక్కోటి పర్వదినం సందర్భంగా ఉదయం 5 గంటల నుంచి స్వామివారి ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాట్లు చేశారు.

శ్రీవారి గిరి ప్రదక్షిణకు సర్వం సిద్ధమైంది. ముక్కోటి ఏకాదశి పర్వదినం ముందురోజున గిరిప్రదక్షిణ చేయడం ఇక్కడ సంప్రదాయం.

ఈ క్రమంలో ఇప్పటికే ఆ మార్గాన్ని సిబ్బంది శుభ్రం చేశారు. స్థానిక శ్రీవారి పాదుకా మండపం వద్ద నుంచి సోమవారం మధ్యాహ్నం 2 :30 గంటలకు ఆలయ మెట్లపై హారతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని ఆలయ ఈవో ఎన్ వి సత్యనారాయణ మూర్తి తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్, దోరసానిపాడు, పూజారి కుంట, రాళ్లకుంట , లింగయ్య చెరువు మీదుగా సుమారు 5 కిలోమీటర్ల మేర గజ, అశ్వ, భజన మండళ్లు, కోలాటాలు, గోవింద దీక్షాధారుల స్వామి నామస్మరణలతో యాత్రను వైభవంగా జరిపేందుకు అన్ని చర్యలు తీసుకున్నారు. గిరి ప్రదక్షిణ మార్గంలోని రాళ్లను తొలగించి మట్టితో వాటిని పూడ్చివేశారు. గోవిందు స్వాములు భక్తులు నడిచేందుకు వీలుగా

ఈ మార్గంలో ఎండి గడ్డి వెయ్యాలని అధికారులు నిర్ణయించారు. గోవింద స్వాములు ఇరుముడులు సమర్పించేందుకు బుకింగ్ కౌంటర్ల వద్ద హెూమగుండాన్ని నిర్మించారు.

భక్తులకు మార్గమధ్యలో పలు చోట్ల మంచినీరు, ప్రసాదం, టీ కాఫీ, బిస్కెట్, పాలు వంటివి ఇచ్చేలా చర్యలు చేపట్టారు. వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నారు. ఆలయంలో మంగళవారం జరిగే ముక్కోటి పర్వదిన వేడుకలకు సిద్ధమవుతుంది. ముఖ్యంగా ఆ రోజు శ్రీవారిని ఉత్తరద్వారం మీదుగా వీక్షించే క్రమంలో ఇప్పటికే ఉత్తరద్వారాలను సిద్ధం చేశారు. ఆలయ గోపురాలు విద్యుత్ దీపతోరణాలతో, రంగులతో ముస్తాబయ్యాయి. శ్రీవారు వెండిగరుడ, శేషవాహనాలపై కొలువై భక్తులకు దర్శన మీయనున్నారు. సంబంధిత వాహనాలను సిబ్బంది ముస్తాబు చేశారు.

**విస్తృత ఏర్పాట్లు చేశాం : ఈవో**

ముక్కోటి రోజున ఉదయం 4.30 గంటల నుంచి ప్రొటోకాల్, సర్వదర్శనం, రూ.100, 200, 500 టికెట్లు ఏర్పాటు చేస్తున్నామని ఈవో ఎన్ వి సత్యనారాయణ మూర్తి తెలిపారు. రూ.500 లకు స్లాట్స్ సిస్టమ్ ఏర్పాటు చేశామన్నారు. గోవింద స్వాములకు, స్థానికులకు ఒక ప్రత్యేక లైన్ ఏర్పాటు చేశామని, చిన్నపిల్లలకు పాలు, బిస్కెట్స్, అధిక సంఖ్యలో భక్తులకు రానుండడంతో ఉదయం 9.30 గంటల నుంచి అన్నప్రసాదానికి అనుమతి ఉంటుందన్నారు. శ్రీవారి దర్శనానికి వచ్చే స్థానికులు తమ గుర్తింపు కోసం ఆధార్ లేదా ఏదో ఒక ఐడీ తెచ్చుకోవాలని ఈవో కోరారు.

# వీరభద్రేశ్వర స్వామికి విశేష పూజలు..

**-విశేషంగా చూపర్లను అలరించిన వీరగాసి నృత్యాలు ప్రదర్శన.**
**- సుందరంగా స్వామికి పుష్ప అలంకరణ ప్రదర్శన....**
**- వీరభద్ర స్వామి వారిని ట్రాక్టర్ వాహనంలో ఊరుగింపు ప్రదర్శన.**





**కుందుర్పి డిసెంబర్ ,27, జనసముద్రం న్యూస్ :**

వీరభద్ర స్వామి భద్రకాళి అమ్మవారికి భక్తాదుల ఆధ్వర్యంలో విశేష పూజ కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం వీరభద్ర స్వామి పంచలోహ విగ్రహాన్ని గ్రామ పురవీధుల గుండా వాహనంపై సుందరంగా పుష్పాలతోఅలంకరించిగ్రామోత్సవం నిర్వహించారు.

ఈ ఊరేగింపు ప్రదర్శనలో వీరభద్ర, భద్రకాళి రూపంలో వీరగాసి నృత్య ప్రదర్శనలు మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ చేపట్టిన నృత్యాలు చూపర్లను విశేషంగా అలరించాయి.

ఈ కార్యక్రమాన్ని సాయంత్రం 6నుంచి రాత్రి 11గంటలు వరకు చూపరులు ఐదు గంటలసేపు నిలిచి చాలా భక్తి శ్రద్ధలతో నియమ నిష్టితో ఆసక్తికరంగా తిలకించారు.

శనివారం జిల్లాకే తలమానికంగా దేవాలయాలకే ఈ దేవాలయం భూమట్టానికి 25 అడుగుల లోతులో భిన్నంగా వెలిసిన విజయనగర సామ్రాజ్యంలో నిర్మితమైన అతి పురాతనమైన ఘన చరిత్ర కలిగిన కోటలో వెలసినది, మండల కేంద్రమైన కుందుర్పి గ్రామంలో వెలసి భక్తులు వేడిన వరాలు ఇచ్చే వీరభద్రేశ్వర స్వామి దేవాలయంలో భద్రకాళి వీరభద్రేశ్వరుడు కొలువదీరాడు.

ఈ ఆ క్రమంలోనే ఇంటి ఇలా వేల్పులుగా విరిజల్లుతున్న స్వామివారికి కర్ణాటక రాష్ట్రంలోని తుమకూరు జిల్లా, గుబ్బి ఆ గ్రామ భక్తులు మహాంతీ వంశస్థలచే ఆధ్వర్యంలో, వీరభద్ర స్వామి జీర్ణోద్ధరణ రిజిస్టర్ కమిటీ నేతృత్వంలో వీరభద్ర స్వామి, భద్రకాళి వారికి విశేష పూజలు నిర్వహించారు.

మహంతి వారిచే విలువ కలిగిన వీరభద్రునికి వెండి కిరీటాన్ని బహుకరించారు తొలత స్వామి వారికి వివిధరకాల సుగంధపూల మాలలతోను, పీతాంబరాలతోనూ అర్చకుడు, మంజునాథ, నిరంజన్ ,లు చూపర్లను విశేషంగా అలరించేలా పుష్పాలంకరణ చేశారు.

అనంతరం అర్చకుడు వేద పండితుల మంత్రో,చ్చరణ నడుమ స్వామివారికి అభిషేకం, కుంకుమార్చన, రుద్రాభిషేకం మహా మంగళహారతి, హెూమం కార్యక్రమాలు ఘనంగా చేపట్టారు.

స్వామివారి ఎదుటనే వున్న మూల విరాట్ విగ్రహం భక్తులకు దర్శనమిస్తూ. ఒక ప్రక్కన తోటి భద్రకాళి మాతకు,గణపతి,అమ్మవారు,సర్పరూపసుబ్రహ్మణ్యేశ్వరునికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వీరభద్ర స్వామి ఉత్సవ మూర్తిని పల్లకి లోను అదిష్టింపజేసి, మేళా తాళలు మంగళ వాయి ద్యాలు, మోదుతో స్థానిక ఆలయం నుంచి గ్రామ పురవీధుల గుండా స్థానిక శెమి వృక్షం వరకు ఘనంగా గ్రామోత్సవం వైభవ పేతంగా చేపట్టారు. ఈ కార్యక్రమం భక్తాతలు భారీ ఎత్తున బాణసంచా పేలిస్తు కోలాహలంగా ఊరేగింపు ప్రదర్శన జరగడం విశేషం. వీరభద్ర స్వామి వారిని భక్తులు దర్శించుకునే మొక్కులు తీర్చుకున్నారు. భక్తాదులును,స్వామివారుతమను చల్లగా దీవించాలని అనుగ్రహం పొందారు. గ్రామ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాల వినియోగం, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక వీరభద్ర స్వామి జీర్ణోదరణ ఆలయ కమిటీ, కార్యదర్శి ,విశ్వనాథ్, ఉపాధ్యక్షుడు, జి,చంద్రమౌళి, జి, నాగరాజు, కోశాధికారి, సీనియర్ జర్నలిస్ట్, బోయ, కోదండ రాములు, వందల సంఖ్యలో, వివిధ గ్రామాల భక్తాదులు మహిళలు పాల్గొన్నారు.

# ఎనికెపాడులో విషతుల్యమైన 'రావేశ్ కాలువ'.. ప్రజారోగ్యం గాలిలో దీపం!

**గన్నవరం:విజయవాడ రూరల్, డిసెంబర్ 27:**
**జనసముద్రం ప్రతినిధి సురేష్**

విజయవాడ రూరల్ మండల పరిధిలోని ఎనికెపాడు పాత హరిజనవాడలో దారుణమైన పరిస్థితి నెలకొంది. రొయ్యల సాగులో వినియోగించే, గడువు ముగిసిన (గడువు ముగిసింది) రసాయనాలను గుర్తుతెలియని వ్యక్తులు బాధ్యతారాహిత్యంగా రావేశ్ కాలువ పరిసరాల్లో పారబోస్తున్నారు. ఈ విషపూరిత ద్రవాలు నేరుగా కాలువ నీటిలోకి చేరుతుండటంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ఘటనా స్థలంలో భయానక దృశ్యాలు**

స్థానికులు అందించిన వివరాల ప్రకారం, పాత హరిజనవాడలోని ఇళ్ల మధ్యనే ప్రవహిస్తున్న రావేశ్ కాలువ గట్టున భారీ సంఖ్యలో రసాయన డబ్బాలు దర్శనమిస్తున్నాయి. ముఖ్యంగా 'తిరిగి పెంచు-ఎఫ్ఎస్' మరియు 'ఇమ్మబ్లెండ్' వంటి రసాయనాలకు సంబంధించిన డబ్బాలు అక్కడ గుట్టలుగా పడి ఉన్నాయి. గడువు ముగిసిన ఈ రసాయనాల నుండి విపరీతమైన దుర్వాసన వస్తోంది. దీంతో చుట్టుపక్కల నివసించే వారు ఊపిరి పీల్చుకోలేక ఇబ్బందులు పడుతున్నారు.

**ప్రభుత్వ తాగునీటి సరఫరాపై ప్రభావం**

ఈ రావేశ్ కాలువ నీటిని ప్రభుత్వం దిగువన ఉన్న గ్రామాలకు తాగునీటి అవసరాల కోసం సరఫరా







చేస్తోందని ప్రభుత్వం చెబుతోంది. అయితే, కాలువ ఎగువన ఇలాంటి విషపూరిత రసాయనాలు నేరుగా నీటిలో కలుస్తుండటంపై గ్రామస్థులు మండిపడుతున్నారు.

"ఈ నీటినే దిగువ గ్రామాల వారు తాగుతున్నారు, ప్రభుత్వం ఏమో ఇది తాగునీటి కాలువ అని చెబుతోంది. ఇలా కెమికల్స్ కలిస్తే మా ప్రాణాలు ఎవరు కాపాడుతారు" అని స్థానికగ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు.

**తక్షణ చర్యలకు డిమాండ్**

రొయ్యలచెరువులయజమానులులేదా సరఫరాదారులు తమ ఖర్చులను తగ్గించుకోవడానికి ఇలా బహిరంగ ప్రదేశాల్లో రసాయనాలను పారబోస్తున్నట్లు స్పష్టమవుతోంది.

**ఆరోగ్య ముప్పు:** ఈ కలుషిత నీటి వల్ల చర్మ వ్యాధులు, కలరా మరియు ఇతర దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు వచ్చే ముప్పు పొంచి ఉంది.

**అధికారుల స్పందన:** కాలుష్య నియంత్రణ మండలి మరియు మున్సిపల్ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో విచారణ జరపాలని,

ఈ రసాయనాలను అక్కడి నుండి తొలగించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎనికెపాడు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.